నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

తెలంగాణ , సంపుటి : 24 సంచిక : 10
శనివారం, అక్టోబర్ 04, 2025 , పేజీలు - 12 వెల: 2/-

## విలేకరులు కావలెను

చర్చ తెలంగాణ దిన పత్రిక


ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

## రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

భారత్ తమకు మంచి మిత్రదేశమన్న పుతిన్

అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గదద్దని హితవు


2లో

## అలయ్ బలయ్ సోదరభావం పెంపొందించే వేడుక

- ప్రశంసిస్తూ రాష్ట్రపతి ముర్ము ప్రకటన


2లో



## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

- ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 03: ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు మిగతా2లో...

# కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సీఎం రేవంత్

- స్వాగతం పలికిన నేతలు... జమ్మి పూజలో పాల్గొన్న సీఎం



నాగర్ కర్నూల్,అక్టోబర్ 3: దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై మిగతా2లో...



## పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం

ప్రపంచపటంలో పేరు లేకుండా చేస్తాం

ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక


న్యూఢిల్లీ, అక్టోబర్ 03: ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థాన్ కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం నాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పానర్స్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మక, మిగతా2లో...

# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

- కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు
- ఎక్కడో ఏదో జరిగిందని ..ఇక్కడా జరుగుతుందటే పొరపాటు
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
- దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన



హైదరాబాద్, అక్టోబర్ 03: వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖు లను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని మిగతా2లో...



## హైదరాబాద్ హెచ్ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్ ప్రారంభం

విద్య, వ్యాపార రంగాల్లో జైనుల కీలకపాత్ర

కీలక వ్యాఖ్యలు చేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్

హైదరాబాద్,అక్టోబర్3: విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్రను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రశంసించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో) కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. ప్రకృతి వనరులు సంక్షోభంలో మిగతా2లో...

## కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వం

రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీల సభల నిషేధం

మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు



చెన్నై, అక్టోబర్ 03: తమిళనాడు లోని కరూర్ లో సెప్టెంబర్ 27న జరిగిన తొక్కిసలాటలో 41మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుకు మద్రాసు హైకోర్టు శుక్రవారం నాడు ఆదేశించింది. ప్రామాణిక కార్యాచరణ విధానాలు రూపొందించేంత వరకూ రాష్ట్ర, జాతీయ హైవేల వెంబడి రాజకీయ పార్టీల ర్యాలీలపై తాత్కాలిక నిషేధం విధించింది. విజయ్ మిగతా2లో...

## 103 మంది మావోయిస్టులు లొంగుబాటు


2లో

# తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

జిఎస్టీ వసూళ్లే ఇందుకు నిదర్శనం

కాంగ్రెస్ పాలనపై కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్, అక్టోబర్ 03: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని మిగతా2లో...

# మారుతున్న కాలనుగుణంగా కొత్త చట్టాలు

- కీలకం కానున్న రానున్న మూడేళ్లు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి




హైదరాబాద్, అక్టోబర్ 03: మారుతున్న సమాజానికి అనుగుణంగా చట్టాలు తీసుకుని వచ్చే ఆలోచనలో ప్రధాని మోడీ ఉన్నారని, పాతచట్టాలకు పాతరేయాల్సి ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇంకా బ్రిటిష్ కాలం నాటి చట్టాలు కొనసాగడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు చాలా కీలకమని మిగతా2లో...

# రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

**మాస్కో, అక్టోబర్ 03:**రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై ట్రంప్ భారీ సుంకాలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ ట్రంప్ విధానాలను తీవ్రంగా ఖండించారు. బయటి దేశాల ఒత్తిడికి భారత్ తలొగ్గకూడదని చెప్పారు. గురువారం దక్షిణ సోచిలోని మీడియాతో పుతిన్ మాట్లాడారు. మాస్కోతో ఇంధన వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని ఇతర దేశాలపై ట్రంప్ చేస్తున్న ఒత్తిడిని పుతిన్ తప్పుబట్టారు. ఈ చర్య వల్ల వాషింగ్టన్‌కే ఎదురుదెబ్బ తగులు తుందని హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే.. అది ప్రపంచంలోని ఇంధన ధరలపై ప్రభావం పడుతుందన్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా చేస్తుందని.. దాంతో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుందని హెచ్చరించారు. ఈసందర్భంగా డిసెంబరులో భారత్ లో పర్యటించనున్న విషయాన్ని పుతిన్ వెల్లడించారు. ప్రధాని మోదీతో తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఇక, అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల నేపథ్యంలో భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు సమతుల్యం చేస్తాయన్నారు. వాణిజ్య ఇబ్బందులను తొలగించేందుకు తాము చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. భారత్‌తో ఏఐ భాగస్వామ్యానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఆ దేశం నుంచి మరిన్ని వ్యవసాయ, ఔషధ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు. ఈసందర్భంగా అమెరికన్ మార్కెట్‌కు తాము పెద్ద మొత్తంలో యురేనియంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఓ పేపర్ టైగర్ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా పుతిన్ స్పందించారు. 'యూరప్‌లో పెరుగుతున్న రక్షణాత్మక చర్యలను తాము నిశితంగా గమనిస్తున్నామన్నారు. రష్యా ఉక్రెయిన్‌తోనే కాకుండా మొత్తం నాటో కూటమితోనే యుద్ధం చేస్తోందన్నారు. అయినా తమను కొందరు కాగితపు పులిగా పేర్కొంటున్నారు. మరి నాటో ఏంటని ట్రంప్‌నకు కౌంటర్ ఇచ్చారు.

## అలయ్ బలయ్ సోదరభావం పెంపొందించే వేడుక

**న్యూఢిల్లీ, అక్టోబర్ 03:** హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ప్రశంసించారు. సోదరభావాన్ని పెంపొందించే వేడుక 'అలయ్ బలయ్' అని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. హైదరాబాద్‌లో నేడు ఈ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించనున్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశమిచ్చారు. తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింప జేయడానికి బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ పండుగను ప్రారంభించారు. ఇది సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం. అన్నివర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి తెలంగాణకు చెందిన గొప్ప సంస్కృతిని ప్రదర్శిస్తోంది. ప్రజల్లో ఐక్యత, సమాజ విలువలను వ్యాప్తి చేసేందుకు ఓ సామాజిక సమావేశంగా ఇది ఉపయోగపడుతోంది. అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

## పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి' అని జనరల్ ద్వివేది అన్నారు. బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాల్లో శుక్రవారం నాడు ఉపేంద్ర ద్వివేది పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీనియర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశం అయ్యారు. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్స్‌లెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

(మొదటి పేజీ తరువాయి)

ర్యాలీలో తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ భారతీయ జనతా పార్టీ నేత ఉమా ఆనందన్ వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. టీవీకే నేతలు ముందస్తు బెయిలు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై ఆదేశాలను జస్టిస్ సెంథిల్ కుమార్ రిజర్వ్ చేశారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొజీజర్లు ఖరారు చేసేంతవరకూ రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభలు, కార్యక్రమాలు నిర్వహించకుండా హైకోర్టు తాత్కాలిక నిషేధం విధించింది. కరూర్ తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ నేత వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. మధురై హైకోర్టు బెంచ్‌ను ఆశ్రయించాలని సూచించింది. తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశాలిచ్చింది.

## 103 మంది మావోయిస్టులు లొంగుబాటు

**చత్తీస్‌గఢ్: అక్టోబర్ 03:** గాంధీజయంతి రోజున చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుమారు 103 మంది మావోయిస్టులు ఆయుధాలు వదలి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. రాష్ట్రప్రభుత్వం ఆదేశాలతో బీజాపూర్ జిల్లాలోని పోలీసు, పారామిలటరీ అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన పూనా మర్గం అనే కార్యక్రమంలో భాగంగా వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు సమర్పించి లొంగిపోయారు. ఈ పూనా మార్గం అనే కార్యక్రమం కింద తొంగిపోయిన మావోయిస్టుకు ప్రభుత్వం తక్షణ సహాయం అందజేసి వారు కొత్త జీవితం సాగించేందుకు దోహదపడుతోంది.ఈ కార్యక్రమం కింద ప్రస్తుతం లొంగిపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తక్షణ సాయంగా కింద రూ.50,000 చెక్కును అందించింది.

# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయ లక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు.

# కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో .. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిపల్లెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిపల్లెలో భారీగా పోలీసులు మోహరించారు. దసరా వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజ కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. కొండారెడ్డిపల్లిలో కుటుంబసభ్యులతో కలిసి కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం. ÷రిలిట మైసమ్మ అమ్మవారి దర్శనం అనంతరం దసరా వేడుకల్లో భాగంగా జమ్మిచెట్టు పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొన్నారు.

# హైదరాబాద్ హెచ్ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ఈ రోజుల్లో జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుందన్నారు. ఆధ్యాత్మికత, వ్యాపార రంగం, విద్య, సంస్కృతి కలిసి జైన సమాజం గరిష్ట స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదికగా మారిందన్నారు. ప్రపంచానికి ప్రేరణగా వాణిజ్యం, సాంస్కృతిక భావం, ఆధ్యాత్మికత, సమాజ సేవ లక్ష్యాలను కలిపి రూపొందించిన ఒక సమగ్ర ఈవెంట్‌గా ఆయన అభివర్ణించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. విలువలతో కూడిన వృద్ధికి చిరునామాగా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. ఒకప్పుడు పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, యోగా గురువు రాందేవ్ బాబా తదితరులు హాజరయ్యారు. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాజ్‌నాథ్ సింగ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్,రామచంద్రారవు తదితరులు స్వాగతం పలికారు.


# మారుతున్న కాలనుగుణంగా కొత్త చట్టాలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతి శాఖ అనేక సంస్కరణలు తీసుకువస్తోందని చెప్పుకొచ్చారు. కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని... వాటిని సమర్థవంతంగా ఎదుర్కొవాలని సూచించారు. బ్రిటిష్ చట్టాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని తెలిపారు. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆ పార్టీ స్టేట్ లీగల్ సెల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు, ఎంపీలు కె.లక్ష్మణ్, రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. అర్జున్ రామ్ మేఘవాల్ ఐఏఎస్‌గా ఉన్నప్పటికీ రాజీనామా చేసి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. బీజేపీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం పాలసీలకు అనుగుణంగా కోర్టుల్లో మనం వాదిస్తామనేది చాలా కీలకమని తెలిపారు. రానున్న మూడేళ్లు మోదీ ప్రభుత్వానికి చాలా కీలకమని ఉద్ఘాటించారు. అందుకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని మార్గనిర్దేశంచేశారు. కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ఎఫర్ట్ పెట్టాలని సూచించారు. తెలంగాణలో అధికారంలోకి బీజేపీ రావాలంటే అందరం కలసికట్టుగా పని చేయాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కాలం చెల్లిన చట్టాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ రద్దు చేశారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేసేందుకు ఇతర దేశాలు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ప్రధాని మోదీ విజనరీ లీడర్ కాబట్టి వేగంగా స్పందిస్తున్నారని చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో దీపావళి వెలుగులను పేదల ఇళ్లల్లో మోదీ నింపుతున్నారని వివరించారు. అగ్రదేశాలు అడ్డగోలు టారిఫ్‌లతో భారతదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇండియా ఎదుగుదలను చాలా దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయని ÷ర్ అయ్యారు. స్వదేశీ వస్తువుల వినియోగించడం ద్వారా.. భారతదేశ ఆదాయం ఇతర దేశాలకు వెళ్లకుండా ఉంటుందని వెల్లడించారు. దీని ద్వారా పెట్టుబడులు పెరుగుతాయని... ఇతరులకు ఉపాధి కలుగుతోందని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం దక్కాలని గత చట్టాలను రద్దు చేసి.. భారత న్యాయ సంహిత చట్టాలను మోదీ సర్కార్ తెచ్చిందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. హైదరాబాద్ నడి రోడ్డుపై గతంలో ఓ న్యాయవాది దంపతులను నరికి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు వేసిన వాళ్లను వెనక్కి తీసుకోకపోతే హత్య చేశారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు ప్రస్తుతం జరుగుతోందని వివరించారు. న్యాయవాదులకు భద్రత కల్పించే చట్టాలు దేశంలో రావాలని రాంచందర్ రావు ఆకాంక్షించారు.

# మద్యం విక్రయాలకు దసరా కిక్కు

**● పండగతో భారీగా అమ్మకాలు**



**హైదరాబాద్,అక్టోబర్ 3:** తెలంగాణలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. దసరా కిక్కు ఇచ్చింది. అక్టోబర్ 2న దసరా రావడంతో ముందస్తుగానే 30, 1 తేదీల్లో భారగా మద్యం విక్రాయలు జరిగాయి. ఈ ఏడాది సెప్టెంబరులోనే రూ.3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ 3 రోజుల్లోనే 60 నుంచి 80శాతం వరకు అమ్మకాలు పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు..

# తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

# బాపూఘాట్ వద్ద గాంధీ జయంతి వేడుకలు

**- నివళి అర్పించిన గవర్నర్, సిఎం తదితరులు**

**/హైదరాబాద్,అక్టోబర్ 3:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఉన్నారు. బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనల్లో గవర్నర్ పాల్గొన్నారు. దసరా రోజు కూడా కావడంతో గవర్నర్ తదితరులు పాల్గొని శుభకాంక్షలు తెలిపారు.

# అందుబాటులోకి ఫలక్‌నుమా ఆర్‌వోబి

**- మేయర్‌తో కలసి ప్రారంభించిన మంత్రి పొన్నం**

**హైదరాబాద్,అక్టోబర్ 3:** హైదరాబాద్ నగరంలో మరో వంతెన అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా ఆర్వోబీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రూ. 52.03 కోట్లతో ఫలక్‌నుమా ఆర్వోబీని ప్రభుత్వం నిర్మించింది. కార్యక్రమంలో ఎంపీ అసదుద్దీన్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో, హైదరాబాద్‌లోని పాతబస్తీ వాసుల ట్రాఫిక్ కష్టాలను తీరుస్తూ ఫలక్‌నుమా రోడ్ ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా రైల్వే ట్రాక్‌పై ఇదివరకు ఉన్న పాత బ్రిడ్జి ఇరుకుగా మారడం, దానిపై ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరగడంతో జీహెచ్ఎంసీ దీనికి సమాంతరంగా కొత్తగా మరో బ్రిడ్జిని నిర్మించింది. రూ. 52 కోట్ల 3 లక్షల వ్యయంతో, 360 మీటర్ల పొడవుతో రెండు లైన్లుగా ఈ కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది. మొదట నిర్మించిన ఆర్ఓబీ కేవలం రెండు లైన్లు మాత్రమే ఉండడంతో ఏర్పడే ట్రాఫిక్ జామ్‌లను తగ్గించేందుకు బల్దియా ఈ రెండు కొత్త లైన్లను నిర్మించింది. ఈ బ్రిడ్జిని ప్రారంభించడంతో, కొంతకాలంగా ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణ గుట్టతో సహా ఇతర ప్రాంతాలకు వెళ్లే పాతబస్తీ

# దామోదర్ రెడ్డి భౌతికకాయానికి రేవంత్ రెడ్డి నివాళి

- రెండు రోజుల క్రితం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్ రెడ్డి మృతి
- జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ప్రజల సందర్శనార్థం భౌతికకాయం
- రేవంత్ రెడ్డితో పాటు పలువురు నాయకుల నివాళులు




**హైదరాబాద్, అక్టోబర్ 3(చర్చ):** మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి భౌతికకాయానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం దామోదర్ రెడ్డి మృతి చెందారు. శుక్రవారం ప్రజల సందర్శనార్థం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు. రేవంత్ రెడ్డితో పాటు పలువురు నాయకులు నివాళులర్పించారు.దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి కూడా నివాళులర్పించారు. కోదండరెడ్డి మాట్లాడుతూ, దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగు పెట్టామని అన్నారు. ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఆయనకు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, కోలుకుని తిరిగి పార్టీలో క్రియాశీలకంగా ఉంటారని తాము భావించామని అన్నారు. ఆయన మృతి నల్గొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని అన్నారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన

- అన్ని జిల్లాలకు అలర్ట్




**హైదరాబాద్, అక్టోబర్ 3(చర్చ):** ఉత్తర వాయువ్య దిశలో కదిలే వాయుగుండం శుక్రవారం దక్షిణ ఒడిస్సా, ఉత్తర ఆంధ్రకోస్తా తీరాన్ని దాటింది. దీని ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై పడనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. అక్కడక్కడ తేలికపాటి ఉరుములు, మెరుపులతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం, మహబూబాబాద్, జనగామ, వరంగల్, హనుమకొండ, ములుగు, భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, జగిత్యాల, హైదరాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతాయని వెల్లడించింది.మరోవైపు ఏపీలో వర్షాలు దంచికొడుతున్నాయి. ఈ నేపథ్యంలో (శుక్రవారం) ఉత్తర కోస్తాకు ఆనుకొని ఉన్న గోపాల్‌పూర్ సమీపంలో వాయుగుండం తీరం దాటినట్లు విశాఖ వాతావరణ శాఖ తెలిపింది. క్రమంగా ఉత్తర వాయువ్య దిశగా పయనిస్తూ.. బలహీనపడుతోందని పేర్కొంది. ఈ మేరకు ప్రస్తుతం ఉత్తరకోస్తా జిల్లాల్లో.. వర్షం తగ్గుముఖం పట్టినట్లు సమాచారం. అయితే.. రేపు(శనివారం) పలుచోట్ల చెదురుమదురుగా వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు చెప్పింది. ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉన్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు.స్థానిక మంచికంటి భవన్లో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు.పార్టీ విధానం ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎన్నికలు సాధనంగా ఉపయోగించుకోవాలని అన్నారు.స్థానిక ఎన్నికలో గ్రామాల అభివృద్ధికి అంకితమై పని చేస్తున్న సిపిఎం కు ఓటు వేసే విధంగా ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ రాజకీయ విధానానికి లోబడి ఎన్నికల ఎత్తుగడలు ఉండాలని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీని ఓడించే విధంగా రాజకీయ కృషి ఉండాలని అన్నారు.బలమైన స్థానాలు అన్నింటిలో సిపిఎం పోటీ చేస్తుందని, ప్రతి మండలంలో ప్రాతినిధ్యం ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ జె రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య ఎం బి నర్సారెడ్డి కారం పుల్లయ్య కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ ఎస్ ఏ నబీ గడ్డం స్వామి వంశీ వీర్ల రమేష్ మోరంపూడి శ్రీనివాస్ చిలకమ్మ గంగ నరేష్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు .

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసిన ప్రజలు.




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3(చర్చ ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు దసరా పండగ పర్వదిన సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం దుర్గాదేవి ఉత్సవాల భాగంగా నవరాత్రి వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించారు.

# అర్చకులకు జమ్మి మొక్కలు అందజేసిన ప్రకృతి ప్రేమికులు





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** శ్రీ దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల వద్ద అర్చకులకు ప్రకృతి ప్రేమికులు జమ్మి మొక్కలను అందజేశారు. గురువారం విజయదశమి పర్వదినం సందర్భంగా జమ్మి మొక్కను పూజించే సంప్రదాయం కొనసాగుతుండగా, ఈ సందర్భంగా ప్రకృతి ప్రేమికులు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ప్రకృతి దీక్ష వ్యవస్థాపకులు కేఎన్ రాజశేఖర్ (మొక్కల రాజశేఖర్) ఆధ్వర్యంలో ప్రకృతి హరిత దీక్ష సభ్యులు నైనిక రజువా, పరూల్, అఫాన్ జైది తదితరులు పాల్గొన్నారు. అర్చకులకు జమ్మి మొక్కలను అందజేసి, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ జమ్మి మొక్కకు ప్రత్యేకత ఉందని, ఇది విజయదశమి పర్వదినంలో పూజించదగిన పవిత్ర వృక్షం అని చెప్పారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి తప్పనిసరిగా మొక్కలు నాటాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం పట్ల అర్చకులు ఆనందం వ్యక్తం చేసి, ఆశీర్వాదాలు అందజేశారు.

- పండుగ రోజు కాకర్లపల్లిలో విషాదం



ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన షేక్ సైదాబీ (35) స్థానిక కాకర్లపల్లి గ్రామ శివారులో పరుపుల ఫ్యాక్టరీలో వర్కర్‌గా పనిచేస్తుండగా భర్త కిషోర్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కిషోర్‌కి, సైదాబీకి 11 ఏళ్ల క్రితం వివాహం జరగ్గా వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. సైదాబీ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియ రాలేదు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన సత్తుపల్లి పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# తెలంగాణ జాగృతి భద్రాద్రి జిల్లా అధ్యక్షుడిగా డి.వీరన్న ఎన్నిక



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాగృతి నూతన అధ్యక్షుడిగా డి.వీరన్న నియమిస్తూ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. భద్రాద్రి జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు కవితకు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాద్రి జిల్లాలో ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న భద్రాద్రి జిల్లా అభివృద్ధిలో వెనుకబడే ఉందన్నారు. ఆంధ్రాలో కలిపిన 5గ్రామలను పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలిపేవరకు పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కవిత సారథ్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. భద్రాద్రి రాముడి మాన్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు. త్వరలో భద్రాద్రి జిల్లా పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాగృతి ఆటో విభాగం జిల్లా అధ్యక్షుడు రాంబాబు, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ మాలోత్ రాజేందర్ నాయక్, విద్యార్థి విభాగం జిల్లా నాయకులు సురేష్, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు సునీత, ప్రభుత్వ ఆస్పత్రి కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆదినారాయణ, సుగుణ, విజయ, ప్రవీణ్, సత్యవతి, ఆటో యూనియన్ నాయకులు ముజాహిద్, దేశి ప్రసాద్, రాంబాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

- పండుగరోజు కుటుంబంలో విషాదం



గుండెపోటుతో మహిళ మృతి చెందిన సంఘటన సత్తుపల్లి లో గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కృషి స్కూల్ రోడ్డులో నివాసముంటున్న పెనుబల్లి పంచాయతీరాజ్ జెఈ కడారి రమేష్ సతీమణి కడారి శైలజ (45) తీవ్ర అస్వస్థతకు గురికావడంతో విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. మృతురాలికి భర్త రమేష్, కుమార్తె, కుమారుడు ఉన్నారు. శైలజ మృతితో పండుగ పూట కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# పండగలు ఐకమత్యానికి వేదికగా నిలవాలి - కూనంనేని




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** పండగలు ఐకమత్యానికి వేదికగా నిలవాలని,అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ ఐకమత్యంతో జరుపుకోవాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని పలు ఏరియాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను ఎమ్మెల్యే కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ పండుగలు, ఉత్సవాలు ఐకమత్యంతో జరుపుకొని మానవ సంబంధాలను మెరుగుపర్చాలని అన్నారు. ఉత్సవాల్లో పేద వర్గాలను భాగస్వామ్యం చేసి వారిలో సంతోషాన్ని నింపాలని కోరారు. ప్రజాస్వామ్య భారతదేశంలో కులమతాలకు అతీతంగా సోదర భావంతో పండుగలు జరుపుకోవడం మంచి పరిణామమని అన్నారు. ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవడం వల్ల రాగద్వేషాలకు దూరంగా ఉంటారని, తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, ఎస్.కె.ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, మునిగడప వెంకన్న, రమణమూర్తి,ఖయ్యూం, కమల్, మధు, తూముల శీను, మండలరాజు, పాటి మోహన్, మాజీ కౌన్సిలర్లు యూసుఫ్, ధర్మరాజు, మునిగడప పద్మ, భూక్య శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, బి.సత్యనారాయణ చారి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీ ఉన్నం చిన్న వీరయ్య గారి కుటుంబాన్ని పరామర్శించిన బుసిరెడి

- ఫౌండేషన్ చైర్మన్ పాండన్న
- నాగార్జునసాగర్ నియోజకవర్గం



**నల్గొండ జిల్లా** నిడమనూరు మండల కేంద్రములో



జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీ ఉన్నం చిన్న వీరయ్య గారి మాతృమూర్తి ఉన్నం సుబ్బమ్మ గారు బుధవారం రోజున మరణించారని తెలుసుకొని ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,తాజా మాజీ నెల్లికల్ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి,ఉన్నం ఈశ్వర్ ప్రసాద్, కరుణాకర్,షేక్ ముస్తాఫ,కోడుమూరు వెంకటరెడ్డి,కోడుమూరు నారాయణ రెడ్డి,గజ్జల శివారెడ్డిమరియు పాల్గొన్నారు

శనివారం, అక్టోబర్ 04, 2025
చర్చ
తెలుగు దిన పత్రిక



# ప్రముఖుల జయంతి సందర్భంగా.

**- మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపిన ప్రకృతి ప్రేమికులు**



**చర్చ,భద్రాద్రి కొత్తగూడెం:** జాతిపిత మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహద్దూర్ శాస్త్రి జయంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణం రామవరంలోని శ్రీ సీతారామ హనుమాన్ శివాలయం ప్రాంగణంలో ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు కె.ఎన్. రాజశేఖర్ (మొక్కల రాజశేఖర్), ప్రకృతి హరిత దీక్షకులు నైనిక రజువా కలిసి గులాబి, సింధూరం, మందార మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సిపిఐ జిల్లా కార్యదర్శి, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.సాబీర్ పాషా, మాజీ కౌన్సిలర్ భర్త పుట్టినరోజు సందర్భంగా కూడా మొక్కలు నాటి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కె.ఎన్. రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై, ఏక్ పెడ్ మాకే నామ్ స్ఫూర్తితో అమ్మ పేరు మీద కనీసం ఒక్క మొక్క అయినా నాటాలి అని పిలుపునిచ్చారు. హరితదీక్షకురాలు నైనిక రజువా మాట్లాడుతూ ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి స్టీల్ బాటిల్స్, గ్లాసులు ఉపయోగించాలని సూచించారు.

# పెట్రోలియం, సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా 'వద్దిరాజు'

**- మూడవసారి ఎన్నిక పట్ల హర్షం**



**చర్చ, ఖమ్మం :** పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నియామక ప్రక్రియలో భాగంగా రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మరోసారి పెట్రోలియం, సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు లోక్ సభ డిప్యూటీ సెకెరట్రి సుజయ్ కుమార్ శుక్రవారం నియామాక ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 31 మంది సభ్యులు గల ఈ కమిటీలో లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ఎంపీలు ప్రాతినిద్యం వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రతి రెండేళ్లకోసారి నియామాక మయ్యే ఈ కమిటీకి రవిచంద్ర వరుసగా మూడోసారి సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ దఫా పెట్రోలియం, సహజ వాయువు స్టాండింగ్ కమిటీకి చైర్మన్ గా లోక్ సభ ఎంపీ సునీల్ దత్తాత్రేయ తట్కరే కొత్తగా ఎన్నికయ్యారు. రవిచంద్ర మూడవసారి ఎన్నికవడం పట్ల జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అయ్యప్పలకు అన్నదానం





**చర్చ, ఖమ్మం:** ఖమ్మం నగరంలోని 60వ డివిజన్ రామన్నపేట కాలనీలో శుక్రవారం అయ్యప్పలు మాల ధారణ చేశారు. మాల ధారణ తొలి రోజు పురస్కరించుకుని రామన్నపేట కాలనీలోని బొమ్మ స్వామి గుడిలో గొలుసుల తిరుమలరావు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ డివిజన్ కైకొండాయిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ అయ్యప్ప మాలధారణ అనేది భక్తి, నియమాలు, శుద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.భక్తులుస్వామి నియమాలు పాటించి విజయవంతంగా దైవ దర్శనానికి వెళ్లాలని ఆకాంక్షించారు.

# రేపు సిపిఐ సన్నాహక సమావేశం

**- విజయవంతం చేయాలని పిలుపు**




**చర్చ, ఖమ్మం:** భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత ముగింపు సభను పురస్కరించుకుని ఈనెల 5న ఖమ్మంలో ఆహ్వాన సంఘ సన్నాహాక సమావేశం జరగనుందని, ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కె జానిమియా పిలుపునిచ్చారు. సిపిఐ నగర సమితి సమావేశం శుక్రవారం ఏనుగు గాంధీ అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో జానిమియా పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ముగింపు వేడుక డిసెంబర్ 26న జరగనుందని, ఈ వేడుకకు సంబంధించి ఈ నెల 5న జరిగే ఆహ్వాన సంఘ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి రాజా, అతిథులుగా బినయ్ విశ్వం, కె నారాయణ, అజీజ్ పాషా, పువ్వాడ నాగేశ్వరరావు, చాడ వెంకటరెడ్డి, పల్లా వెంకటరెడ్డిలతో పాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఖమ్మం నగరం నుంచి పెద్ద సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు హాజరై ఆహ్వాన సంఘ సన్నాహాక సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏరియా కార్యదర్శులు వరదా నర్సింహారావు, నూనె శశిధర్, జిల్లా సమితి సభ్యురాలు తాటి నిర్మల, ఎస్కె సైదా తదితరులు పాల్గొన్నారు.

# శ్రావ్నిక మహిళల శ్రమకు గుర్తింపు,గౌరవం, భద్రత కల్పించాలి





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** ఉత్పత్తి,సేవారంగంలో మహిళల శ్రమ కీలకంగా వుందని,సమాజ ప్రగతికి శ్రామిక మహిళలు తమ శ్రమని ధారపోస్తున్నారని ప్రముఖన్యాయవాది మల్లెల ఉషారాణి, ఏఐఎస్ కస్తూరి, టియస్ యుటియఫ్ జిల్లా కార్యదర్శి పద్మారాణి అన్నారు. సిఐటియు శ్రావ్నిక మహిళా సమన్వయకవ్నిటి జిల్లా కన్వేన్షన్ జయప్రదం కోసం స్తానిక టీచర్స్ భవన్ లో ఆహ్వాన సంఘం సన్నహాక సమావేశం జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ జి పద్మ అద్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అన్నీ రంగాలలో మహిళల శ్రమ వున్నప్పటికి తగిన గుర్తింపు గౌరవం దక్కడంలేదని అన్నారు. ఇంటిపని,కుటుంబ పోషణ,పిల్లల సంరక్షణ లో మహిళల శ్రమకు ఎటువంటి గుర్తింపు లేదని ఆదోళన వ్యక్తంచేశారు. మహిళలకు అనేకచట్టాలు హక్కులు వున్నప్పటికి వాటి అమలు లోప భూయిష్టంగా వుందన్నారు. శ్రామిక మహిళా జిల్లాకన్వీనర్ జిలుకర పద్మ మాట్లాడుతూ లింగ వివక్షత, వేతన వివక్షత, తీవ్రస్థాయిలో వుందన్నారు.ప్రభుత్వాలే చట్టాలను మార్పుచేసి శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని విమర్శించారు. అత్యంత తక్కువ వేతనాలతో శ్రమని దోచుకునే దుర్మార్గపు సంస్కృతిని పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ సృష్టించిందన్నారు.ప్రపంచీకరణ విధానాలు ఫలితంగా మహిళా శ్రమను సరుకుగా మార్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. అక్టోబర్ 17,18 తేదిలలో కొత్తగూడెం పట్టణంలో జిరిగే జిల్లా స్థాయి మహిళా శ్రామిక కన్వెన్షన్ నిర్వహించడం జరుగుతుందని ప్రకటించారు. జిల్లాలో శ్రావ్నిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పోరాట కార్యచరణను రూపొందిస్తామని తెలిపారు. ఈసమావేశంలో శ్రావ్నిక మహిళా జిల్లా నాయకురాళ్ళు ఈసం వెంకటమ్మ, కె.సత్యా, యుటిఫ్ నాయకురాళ్ళు సత్యవాణి, వరలక్ష్మి, సిఐటియు జిల్లా కవ్నిటి సభ్యులు భుక్యారమేష్, నాయకురాళ్ళు, దుర్గమ్మ, విజయశీల, సుల్తానా, సారమ్మ, కళావతి, వెంకటనర్సమ్మ పాల్గొన్నారు.

# వైభవంగా 'విజయదశమి' ఉత్సవాలు

**-శమీ పూజలతో ముగిసిన దసరా**

**- గంగమ్మ ఒడికి దుర్గమ్మ**
















**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** తొమ్మిదిరోజులపాటు విశేష పూజలు అందుకున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి మహెూత్సవాలు విజయవంతంగా ముగిశాయి. విజయదశమి రోజు అమ్మవారిని భక్తులు దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో భక్తులు అమ్మవారికి వివిధ రకాల పూజలు నిర్వహించారు. ప్రతిరోజు ఒక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, పాల్వంచ పెద్దమ్మగుడి, ఇల్లందులోని కోట మైసమ్మ ఆలయం ఇలా పలు ఆలయాలు విజయదశమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. జిల్లా కేంద్రంలోని రామవరంలోగల శ్రీ సీతారామ హనుమాన్ శివాలయం ప్రాంగణంలో ఆర్సిసి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు విశేషంగా నిర్వహించారు. గురువారం శరన్నవరాత్రుల ముగింపు సందర్భంగా ఉత్తర భారతదేశంకు చెందిన భక్తులు ప్రత్యేకంగా అలంకరించిన కలశాలతో ఊరేగింపులు నిర్వహించారు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలను ఊరేగింపు నిర్వహించిన అనంతరం భద్రాచలంలోని గోదావరి నది వద్దకు తీసుకువచ్చి నిమజ్జనం చేసి అమ్మవారికి వీడ్కోలు పలికారు. ఊరేగింపులో భక్తులు అమ్మవారి పాటలకు డ్యాన్సులు చేస్తూ సందడిగా గడిపారు. జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం పట్టణం రైటర్బస్తీ, రామవరం, లక్ష్మీదేవిపల్లి వంటి ప్రాంతాల్లో ప్రత్యేకంగా శమీ పూజలు నిర్వహించి రావణ సంహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల భారీ బాణాసంచాను కాల్చారు. చివరిగా రావణ సంహారం చేయడంతో విజయదశమి ముగిసింది. శరన్నవరాత్రుల సందర్భంగా ఆధ్యాత్మికశోభ సంతరించుకోవడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అనారోగ్యంతో పోలీసు జాగిలం డానీ మృతి: నివాళులర్పించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్





**చర్చ:- కరీంనగర్.** కరీంనగర్: కరీంనగర్ పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన పోలీసు జాగిలం డానీ (10 సంవత్సరాలు) గురువారం అర్ధరాత్రి అనారోగ్యం కారణంగా మరణించింది. డానీ మృతి పట్ల కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, శుక్రవారం ఉదయం మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.డొబెర్మెన్ పిన్‌శ్చర్ జాతికి చెందిన డానీ 2015 బ్యాచ్‌కు చెందినది. డానీ ట్రాకర్ జాగిలంగా ప్రత్యేక శిక్షణ పొంది, గత 10 సంవత్సరాలుగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల పరిష్కారంలో కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా దొంగతనాలు, హత్యల వంటి అనేక కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో తన వంతు కృషి చేసింది.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ డానీ సేవలను కొనియాడారు. డానీ మృతి పట్ల కమిషనర్ కార్యాలయ సిబ్బందితో పాటు పలువురు ఉన్నతాధికారులు మరియు సిబ్బంది తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు కానిస్టేబుల్ టి. మురళి గత పదేళ్లుగా డానీకి హ్యాండ్లర్‌గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ జానిమియా, డాగ్ హ్యాండ్లెర్‌లు మురళి, రాజు, శంకర్, మహేందర్, కపిల్, రాజిరెడ్డి, రాజు లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

**- సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి**







**చర్చ, సత్తుపల్లి:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు అందరూ సిద్ధంగా ఉండాలని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి పిలుపునిచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో గల కల్లూరు, తల్లాడ కాంగ్రెస్ కార్యకర్తల, ముఖ్య నాయకుల సమావేశం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్ట దయానంద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాగమయి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అందుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి, ప్రతి గ్రామంలో ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక ఫలాలను ప్రజలకు వివరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులు భారీ మేరజారిటీతో గెలిపించుకునే విధంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు. ఈ జిల్లాలో మంత్రులుగా మనకు అన్నివేళలా అభివృద్ధి పనులకు, పేదింటి కలలు నెరవేర్చే విధంగా అహర్నిశలు పనిచేస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వాదాలతో ముందుకెళుతూ ప్రతి గ్రామ పంచాయితీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు, ఎటువంటి వర్గాలు, గ్రూపులు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థలలో పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయండి

**- రైతుల సమస్యలు రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లిన నెల్లూరు కోటేశ్వర రావు**



**చర్చ, ఖమ్మం:** ఖమ్మం నుండి దేవరపల్లి వెళుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే విషయంలో రైతులు పడుతున్న సమస్యలను బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపనేని రామచంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. శుక్రవారం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే వలన రైతులు పడుతున్న ఇబ్బందులను ఈ సందర్భంగా వివరించారు. సత్తుపల్లి ఎగ్జిట్ వరకు సాగుతున్న ఈ హైవే నిర్మాణం భూములను రెండు ముక్కలుగా విభజించిందని, పొలాలకు వెళ్లే దారులు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ధాన్యం రవాణా వాహనాలకు దారి లేకపోవడంతో సాగు పనులు స్థంబించిపోతున్నాయని, చెరువులు, వాగులు, కాలువల క్రింద ఉన్న భూములకు చేరుకోవడమే కష్టసాధ్యమైందని వివరించారు. నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో ఉన్న ఈ భూములు నీటిపారుదల ఆధారంగానే పంటలు పండిస్తాయని, కానీ సర్వీసు రోడ్లు లేకపోవడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగించడం కష్టమైందని చెప్పారు. హైవే కోసం రైతులు వ్యతిరేకం కాదని, కానీ వారి జీవనాధారాన్ని కాపాడే విధంగా వెంటనే ఇరువైపులా సర్వీసు రోడ్లను నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లారు. సర్వీస్ రోడ్ నిర్మాణ విషయంలో జాతీయ నేతల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వినతి పత్రాన్ని కేంద్ర రహదారులు, రవాణా మరియు హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి లకు వినతి పత్రం పంపించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బిజెపి నాయకులు బండారు నరేష్, యార్లగడ్డ రాఘవ రావు తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

## - మాజీ ఎమ్మెల్యే సండ్ర







**చర్చ, సత్తుపల్లి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి అని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. కల్లూరులోని డి ఎన్ పి ఫంక్షన్ హాల్ లో జరిగిన మండల నాయకుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను విజయం దిశగా ప్రతి కార్యకర్త నిబద్ధతతో కృషి చేయాలని, ప్రతి నాయకుడు, కార్యకర్త ఒకటిగా కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వాగ్దానాలు చేసి మోసం చేసిందని, వారి పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బహిర్గతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు బిఆర్ ఎస్ పార్టీ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యక్షులు, సీనియర్ నాయకులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆస్తుల రక్షణ, ప్రయాణికుల భద్రతే ఆర్‌పీఎఫ్ ప్రధాన లక్ష్యం

**- రైల్వే డివిజనల్ కమిషనర్ ఏ. నవీన్ కుమార్**



**చర్చ, ఖమ్మం:** రైల్వే ఆస్తులు, ప్రయాణికుల భద్రతే ఆర్ పి ఎఫ్ ప్రధాన లక్ష్యమని ఆర్ పి ఎఫ్ సికింద్రాబాద్ రైల్వే డివిజన్ డివిజనల్ కమిషనర్ ఏ. నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన ఖమ్మం ఆర్‌పీఎఫ్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయం, బారక్‌లను పరిశీలించి నేర కేసులు, సిబ్బంది అంశాలను సమీక్షించారు. అధికారులు, సిబ్బంది రైల్వే ఆస్తులను రక్షించడానికి, ప్రయాణికుల భద్రతను కాపాడడానికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా నిషేధిత వస్తువులైన బ్లాక్ జాగరీ, గంజాయి, నిషేధిత మద్యం మొదలైన వాటి అక్రమ రవాణాను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట సిఐ బుర్ర సురేష్ గౌడ్, ఏఎస్ఐలు మోడిన్నా, ప్రసన్న కుమార్, ఇతర సిబ్బంది ఉన్నారు.

# కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలపై కాషాయ జెండా ఎగరేస్తాం


- చరిత్ర తిరగరాయబోతున్నాం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లను ఓడించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారు
- ఎప్పుడెప్పుడు ఎన్నికలు నిర్వహిస్తారా? అని నేనూ ఎదురు చూస్తున్నా
- కాంగ్రెస్ కు లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలనే సోయే లేదు
- కోర్టు తిడుతుందని, కేంద్ర నిధులు వస్తాయనే ఎన్నికలు నిర్వహిస్తున్నారు
- ప్రజలంతా బీజేపీవైపే చూస్తున్నారు
- తాజా మాజీ సర్పంచులు, మహిళలు, వృద్దులు, రైతులు, యువతే బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు
- ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం
- మిమ్ముల్ని గెలిపించుకునే బాధ్యత నాది స్టేట్ పార్టీ సర్వేలు చేయిస్తోంది
- సర్వేల ఆధారంగా గెలుపే ప్రాతిపదికన కార్యకర్తలకు టిక్కెట్లు వస్తాయి
- టిక్కెట్లు రాకపోయినా బాధపడొద్దు
- పార్టీ పదవులుసహా ఇతరత్రా అన్ని రకాల సహాయం అందిస్తా
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్.
- కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ల మండలాధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారీలతో సంజయ్ భేటీ కలిసికట్టుగా పనిచేయాలి
- పార్టీకి వెన్నుపోటు పొడిస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్లే.
- సంజయన్నా, సెస్ ఎన్నికల్లో కేటీఆర్ కు చుక్కలు చూపించారు
- మీకు జన్మంతా రుణపడి ఉంటాం
- సిరిసిల్ల జిల్లా బీజేపీ నాయకుడు సురేందర్ రావు




**చర్చ :- కరీంనగర్** "అడ్వాన్స్ కంగ్రాచ్యులేషన్స్... లోకల్ బాడీ ఎన్నికల తరువాత ఇక్కడున్న వారిలో చాలా మంది ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలవబోతున్నారు. ఈసారి కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాలను బీజేపీ కైవసం చేసుకోబోతోంది. సర్వే నివేదికలన్నీ ఇదే విషయం తేటతెల్లం చేస్తున్నాయి." అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలివి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఎప్పుడెప్పుడు ఓడిద్దామా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, తాను సైతం ఎన్నికలు ఎప్పుడెప్పుడు జరుగుతాయా అని ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. తాజామాజీ సర్పంచులు, రైతులు, మహిళలు, వృద్దులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులే ఈసారి కాంగ్రెస్ ను ఓడించబోతున్నారని, బీజేపీకి వాళ్లే బ్రాండ్ అంబాసిడర్లు కాబోతున్నారని చెప్పారు. అభ్యర్థులకు టిక్కెట్ల కేటాయింపు విషయాన్ని బీజేపీ రాష్ట్ర నాయకత్వం చూసుకుంటుందని, అందుకోసం ఇప్పటికే సర్వేలు చేయిస్తోందని తెలిపారు. సర్వే నివేదికలను బట్టి గెలుపే ప్రాతిపదికన టిక్కెట్లు వస్తాయని స్పష్టం చేయాలి. టిక్కెట్ రాకపోయినా బాధపడొద్దని, వాళ్లకు పార్టీ పదవులుసహా ఇతరత్రా అన్ని రకాల సహాయం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు. సాయంత్రం కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్స్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారీల సమావేశం జరిగింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి సత్యనారాయణ, రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, కోమాల అంజనేయులు, వాసాల రమేశ్, రామ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు. ఈ సమావేశానికి వచ్చిన వాళ్లకు అడ్వాన్స్ కంగ్రాచ్యులేషన్స్ చెబుతున్నా. లోకల్ బాడీ ఎన్నికల తరువాత ఇక్కడున్న వారిలో చాలా మంది ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలవబోతున్నారు. ఈసారి కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాలను బీజేపీ కైవసం చేసుకోబోతోంది. సర్వే నివేదికలన్నీ ఇదే విషయం తేటతెల్లం చేస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఎప్పుడెప్పుడు ఓడిద్దామా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. నేను సైతం ఎన్నికలు ఎప్పుడెప్పుడు జరుగుతాయా అని ఎదురు చూస్తున్నా. మిమ్ముల్ని ప్రజాప్రతినిధులుగా గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నా. పంచాయతీలకు నిధులిస్తోంది, అభివృద్ధి చేస్తోంది కూడా కేంద్ర నిధులతోనే. ప్రతి పల్లెలో ఉపాధి హామీ పనులు, ప్రధాని సడక్ యోజన, సీఐఆర్ఎఫ్ సహా అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే జరుగుతున్నవి. కేంద్రం నిధులివ్వకపోతే ఎప్పుడో ఆత్మహత్య చేసుకునేవాళ్లని తాజామాజీ సర్పంచులు కూడా చెబుతున్నారు. వాళ్లే మన బ్రాండ్ అంబాసిడర్లు. ఉద్యోగులు, ఉపాధ్యాయులుసహా అన్ని వర్గాల ఉద్యోగులు కాంగ్రెస్ పై కోపంతో ఉన్నారు. మహిళలు, వృద్దులు, రైతులు ఎవరూ ఆ పార్టీకి ఓట్లేసే పరిస్థితి లేదు. మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తానని మాట తప్పారు. వృద్దులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని మోసం చేస్తామన్నారు. రైతు కూలీలకు రైతు భరోసా ఇయ్యలే. రైతులకు కూడా ఒక్కసారే భరోసా నిధులిచ్చారు. ఎన్నికల తరువాత రైతు భరోసా పైసలు కూడా ఎగ్గొట్టబోతున్నారు. అంతెందుకు 22 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చారా? ఇయ్యలేదు. ప్రజలంతా కాంగ్రెస్ పేరొత్తితే తిడుతున్నారు. అందరూ బీజేపీవైపు చూస్తున్నారు. ఇగ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి పోలింగ్ బూత్ వద్దకు తీసుకొచ్చి ఓట్లేసి బాధ్యత తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా బీజేపీ బలం, బలగం పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలే. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పనైపోయింది. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ కూడా చేయకుండా చేతులెత్తేసింది. కాంగ్రెస్ కు టీచర్ ఎమ్మెల్సీగా పోటీ చేద్దామంటే అభ్యర్థి కూడా దొరకలే. వందల కోట్లు కుమ్మరించినా కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని గెలిపించుకోలేకపోయింది. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ గ్రాఫ్ పెరగడమే కాదు....జనమంతా బీజేపీవైపే చూస్తున్నారు. ఈసారి లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక సీట్లు గెలుచుకోవడానికి ఇంతకంటే మంచి అవకాశం రాదు. నేను సర్వేలు చేయించిన. కరీంనగర్ జిల్లా పరిషత్ పీఠంపై ఈసారి కాషాయ జెండాను ఎగరేయబోతున్నాం. నాయకులంతా సమన్వయంతో కలిసి పనిచేసి సిరిసిల్ల జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాన్ని కూడా దక్కించుకుందాం. ఈసారి కొత్త చరిత్రను సృష్టిద్దాం. కాంగ్రెస్ ఓడించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నరుకాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలు ఎట్లా నిర్వీర్యమయ్యాయో, కేంద్ర నిధులు ఎట్లా డైవర్ట్ అయ్యాయో తాజామాజీ సర్పంచులను అడిగితే వాళ్లే చెబుతారు. చేసిన పనులకు బిల్లులివ్వక పోవడంతో సర్పంచులు తీవ్రంగా నష్టపోయి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్నారు. చాలా మంది సర్పంచులు అప్పులు చెల్లించలేక ఊళ్లో ముఖం చూపలేక ఊరొదిలి హైదరాబాద్ పోయి కూలీ పనులు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ 22 నెలల పాలనలో గ్రామ పంచాయతీలకు నయాపైసా కూడా ఇయ్యలే. రాష్ట్ర ప్రభుత్వాలు నిధులివ్వకపోవడంతో పంచాయతీల్లో పాలన పడకేసింది. ఏడాదిన్నర కాలంగా ఎన్నికలు జరపకుండా కేంద్ర నిధులు ఆగిపోయాయి. గ్రామాల్లో చెత్త తీద్దామంటే ట్రాక్టర్లకు డీజిల్ పోసేటోడు కూడా దిక్కులేదు. పోనీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు దిక్కేలేదు. 1. మహిళలకు ప్రతినెలా 2500, 2.రైతులు, కౌలు రైతులకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు 3.ఇల్లులేని వారందరికీ ఇండ్లు 4.వృద్దులకు 4 వేల పెన్షన్ పెంపు 5.విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు 6.నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు. వీటిలో ఒక్కటైనా అమలు చేశారా? అంటే అదీ లేదు. ఇవిగాక మేనిఫెస్టోలో మరో 420 హామీలను ఇచ్చినా వాటిని గాలికొదిలేసింది. ప్రజలు కాంగ్రెసోళ్లపై తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. ఎప్పుడెప్పుడు ఓడించి బుద్ది చెప్పాలా? అని ఎదురు చూస్తున్నరు. బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు వీళ్లే. ఈ ఎన్నికల్లో తాజామాజీ సర్పంచులు, మహిళలు, రైతులు, వృద్దులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులే బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు. ఎందుకంటే ఆ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన ద్రోహం చేసింది. ఆ వర్గాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదు. ప్రతి ఊరిలో 50 నుండి 90 శాతం మంది కాంగ్రెస్ హామీలకు ప్రభావితులైన వాళ్లే. కాంగ్రెస్ చేసిన మోసాలను మరోసారి వివరిస్తాం. ఆ పార్టీని ఓడిస్తేనే బుద్ది వస్తుందని, హామీలను అమలు చేయాలనే సోయి వస్తుందనే విషయాన్ని వివరిస్తాం. బీజేపీని గెలిపిస్తే వాళ్ల పక్షాన పోరాడతామనే విషయాన్ని చెబుదాం. బీజేపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం చేస్తామనే భరోసా కల్పిద్దాం. పల్లెల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యంఇది బీజేపీకి అత్యంత మంచి అవకాశం. ప్రజల్లో బీజేపీ పట్ల సానుకూలత ఉంది. ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీగారి హవా కొనసాగుతోంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ కేంద్రం ఇచ్చినవే. ఇదిగాక కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నం. 6 ఏళ్లలో 20 వేల కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చినం. ప్రతి ఊరికి రోడ్లు వేయించినం. బోర్లు వేయించినం. కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి పైసలిచ్చినం. కష్టసుఖాల్లో మీకు తోడుగా ఉన్నా. కేంద్ర మంత్రిగా పనిభారం ఉన్నా ప్రతి వారం ఒకటి, రెండ్రోజులు కరీంనగర్ కు వస్తున్నా. మిమ్ముల్ని కలుస్తున్నా. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నాకు చేతనైనంత మేరకు సాయం చేస్తూనే ఉన్నా. గ్రామాల అభివృద్ధి కేంద్రంతోనే సాధ్యం. ఎందుకంటే కాంగ్రెస్ ను గెలిపించినా రాష్ట్రం వద్ద పైసల్లేవు. నయాపైసా ఇచ్చే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్లే. ఆ పార్టీ గెలిచినా చేసేదేమీ ఉండదు. ప్రతిపక్షనేత కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితమయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే వాళ్లు కూడా కాంగ్రెస్ లో కలుస్తారు..లేదంటే ఆ పార్టీ కుమ్మక్కై సొంత ప్రయోజనాలు చూసుకుంటారనే విషయాన్ని ప్రజలకు వివరించండి.పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్లే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులకు టిక్కెట్ల ఎంపిక కోసం బీజేపీ రాష్ట్ర నాయకత్వం సర్వేలు నిర్వహిస్తోంది. సర్వే నివేదికల ఆధారంగా, గెలుపే ప్రాతిపదికన టిక్కెట్ల కేటాయింపు ఉంటుందన్నారు. ఎవరికైనా టిక్కెట్ రాకపోయినా బాధపడొద్దు. వాళ్లకు పార్టీ పదవులుసహా ఇతరత్రా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తా. దయచేసి టిక్కెట్లు రాకపోయినా పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పనిచేయాలి. పొరపాటున ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్లే. వాళ్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం. సంజయన్నా... మీకు జన్మంతా రుణపడి ఉంటాంఈల సమావేశంలో సిరిసిల్ల జిల్లా నాయకులు సురేందర్ రావుతోపాటు గత సెస్ ఎన్నికల్లో పోటీ చేసిన నాయకులు మాట్లాడుతూ "సెస్ ఎన్నికల్లో కేటీఆర్ కు చుక్కలు చూపించారు. మా గెలుపు కోసం మీరు అన్ని రకాల సహాయ సహకారాలందించారు. ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు పూర్తిగాట అండగా నిలిచారు. మేం గెలిచినా కేటీఆర్ అధికార బలంతో బీఆర్ఎస్ ఖాతాలో వేయించారు. అయినా మేం బాధపడలేదు. సంజయన్నా...మీ మేలు జన్మలో మరువలేం. రుణపడి ఉంటాం"అని పేర్కొనడం గమనార్హం.

# కోట మైసమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు





**- ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్న ప్రజలు**

**చర్చ, కారేపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో పేరుగాంచిన మండల పరిధిలోని ఉసిరికాయపల్లిలో గల కోట మైసమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శుక్రవారం ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ కమిటీ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి ఏడాది విజయదశమి నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పిస్తారు. అయితే ఈసారి గాంధీ జయంతి రోజు దసరా రావడంతో భక్తులు మరుసటిరోజు అయిన శుక్రవారం అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు. కోళ్లు, మేకలను బలిగా ఇచ్చి మొక్కులు తీర్చుకొని, అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో స్టాల్స్‌ఏర్పాటుచేయగా భక్తులతో సందడి వాతావరణం నెలకొంది

# అలయ్ బలయ్ సంప్రదాయం కాదు తెలంగాణ ఆత్మ



హైదరాబాద్, అక్టోబర్ 03: నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం (శుక్రవారం) ఉదయం ప్రారంభమైంది. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, కిషన్ రెడ్డి, అర్జున్ రామ్ మేఘ్వాల్, జయంతి చౌదరి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీపీఐ నేత నారాయణ, ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వి. హనుమంతావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, టాలీవుడు ప్రముఖ నటులు నాగార్జున, బ్రహ్మానందం తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రతి ఏటా దసరా మరునాడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి, ఆహారపు అలవాట్లను చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. అయితే ఈసారి మాత్రం ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో ఈ కార్యక్రమం జరుగుతోంది.తెలంగాణ ఆత్మ.అలయ్ బలయ్ ఒక సంప్రదాయం మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మని ఈ కార్యక్రమం నిర్వాహకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభివర్ణించారు. స్వదేశీ భావనతో ముందుకు వెళ్లాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలంటూ రైతులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో ప్రతీ మార్పులో యువత కీలకపాత్ర పోషించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండారు దత్తాత్రేయ సూచించారు.పరిపాలన సౌలభ్యం కోసమే. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పరిపా లన సౌలభ్యం కోసమే రాష్ట్రాల విభజన జరిగి నట్లు పేర్కొన్నారు. ప్రాంతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండాలంటూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు పిలుపు నిచ్చారు. యువత సనాతన ధర్మం వైపు చూస్తుందన్నారు. మనకు దసరా తోపాటు జీఎస్టీ పండగ వచ్చిందని తెలిపారు. పెరిగిన ధరలు తగ్గించి ప్రధాని మోదీ రికార్డు సృష్టించారని చెప్పారు. దసరా రోజు అందరి నుంచి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. అయితే బయట రాజకీయ నేతలు చాలెంజ్‌లు విసురుకుంటారు.. వేదిక పైకి తీసుకు వచ్చి కలుసుకునే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మమే అలయ్ బలయ్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# మెరిట్ విద్యార్థి గుడిపూడి రాహుల్ దేవ్ కి ఆర్థిక సహాయం




చర్చ,వైరా(అక్టోబర్ 03):-న్యూ లిటిల్ ఫ్లవర్స్ స్కూల్ కి చెందిన ప్రతిభావంతుడైన విద్యార్థి గుడిపూడి రాహుల్ దేవ్ జె.ఎన్.టి.యు. ఇంజినీరింగ్ కళాశాల, హైదరాబాద్ లో ఉచిత సీటు సాధించడం విశేషం. ఈ ప్రతిభను గుర్తించి, విద్యాభ్యాసంలో మరింత ముందుకు సాగాలని ప్రోత్సాహకంగా, గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.పుల్లారావు మార్గదర్శకత్వంలో,డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ లయన్ లగడపాటి ప్రభాకరరావు ల్యాప్‌టాప్ కొరకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా. కాపా మురళీకృష్ణ గారి చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డా. కాపా మురళీకృష్ణ విద్యార్థిని ఘణంగా సన్మానించారు. ఇలాంటి సహాయాలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతాయి, సమాజానికి కొత్త మార్గం చూపుతాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంగవరపు కిషన్ రాయ్ ,డీసీ తోటకూర శ్రీకాంత్ , వుయ్యూరు రామకృష్ణ , లాలు తదితరులు పాల్గొని విద్యార్థిని ఆశీర్వదించారు.

# కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు కీలకం: కిషన్‌రెడ్డి



హైదరాబాద్, అక్టోబరు3: కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు చాలా కీలకమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతి శాఖ అనేక రిఫార్మ్స్ తీసుకువస్తోందని చెప్పుకొచ్చారు. కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని... వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. బ్రిటిష్ చట్టాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని తెలిపారు. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇవాళ(శుక్రవారం) హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో బీజేపీ స్టేట్ లీగల్ సెల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు, ఎంపీలు కే.లక్ష్మణ్, రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.అర్జున్ రామ్ మేఘవాల్ ఐఏఎస్‌గా ఉన్నప్పటికీ రాజీనామా చేసి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. బీజేపీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం పాలసీలకు అనుగుణంగా కోర్టుల్లో మనం వాదిస్తామనేది చాలా కీలకమని తెలిపారు. రానున్న మూడేళ్లు మోదీ ప్రభుత్వానికి చాలా కీలకమని ఉద్ఘాటించారు. అందుకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని మార్గనిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ఎఫర్ట్ పెట్టాలని సూచించారు. తెలంగాణలో అధికారంలోకి బీజేపీ రావాలి అంటే అందరం కలసి కట్టుగా పని చేయాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.కాలం చెల్లిన చట్టాలను ప్రధాని మోదీ రద్దు చేశారు: ఎంపీ లక్ష్మణ్‌కాలం చెల్లిన చట్టాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ రద్దు చేశారని బీజేపీ ఎంపీ కే.లక్ష్మణ్ తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా విచ్చిన్నం చేసేందుకు ఇతర దేశాలు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ప్రధాని మోదీ విజనరీ లీడర్ కాబట్టి సూక్ష్మంగా స్పందిస్తున్నారని చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో దీపావళి వెలుగులు పేదల ఇండ్లలో నిప్పుతున్నారని వివరించారు. అగ్రదేశాలు అడ్డగోలు టారిఫ్‌లతో భారతదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇండియా ఎదుగుదలను చాలా దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయని ఫైర్ అయ్యారు. స్వదేశీ వస్తువుల వినియోగించడం ద్వారా.. మన ఆదాయం ఇతర దేశాలకు వెళ్లకుండా ఉంటుందని వెల్లడించారు. దీని ద్వారా పెట్టుబడులు పెరుగుతాయని... ఇతరులకు ఉపాధి కలుగుతోందని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.న్యాయవాదులకు భద్రత కల్పించే చట్టాలు రావాలి:రామచందర్ రావుప్రజలకు త్వరిగతిన న్యాయం దక్కాలని గత చట్టాలను రద్దు చేసి.. భారత న్యాయ సంహిత చట్టాలను మోదీ సర్కార్ తెచ్చిందని బీజేపీ తెలం గాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. హైదరాబాద్ నడి రోడ్డుపై గతంలో ఓ న్యాయవాది దంపతులను నరికి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు వేసిన వాళ్లను వెనక్కి తీసుకోకపోతే హత్య చేశారని చెప్పుకొచ్చారు. సీబీఐ దర్యా ప్తు ప్రస్తుతం జరుగుతోందని వివరించారు. న్యాయవాదులకు భద్రత కల్పించే చట్టాలు రావాలని రాంచందర్ రావు ఆకాంక్షించారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

## - బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్



చర్చ, వైరా(అక్టోబర్ 03):- వైరా లో శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య ప్రముఖులు గ్రంధి ప్రవీణ్ కుమార్ సారధ్యంలో బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు ,శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో పెద్ద ఎత్తున మహిళలు ఈ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు , మహిళలు పాటలతో ఆడి పాడి కోలాటాలతో సందడి చేశారు . ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాసు నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. బహుమతులు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ఒక నిర్వచనం అని ఆడబిడ్డల తొమ్మిది రోజు ఆడి పాడి ఎంత భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని తెలిపారు విజయదశమి పండుగ అనేది భక్తి శ్రద్ధలతో ప్రజలు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగ నవరాత్రులని భక్తులకు దుర్గాదేవి యొక్క తొమ్మిది రూపాలలో ఎంతో భక్తిశ్రద్ధలతో పూజిస్తారని ఇది ధర్మం యొక్క ఆదిపత్యాన్ని చెడిపోయి మంచి విజయాన్ని సూచిస్తుందని విజయదశమి పండుగ సందర్భంగా ఆ కనకదుర్గమ్మ ఆశీస్సులు కోదండరామస్వామి దీవెనలు ఎల్లవేళలా అన్ని వర్గాల ప్రజలకు ఉండాలని అన్నారు. అనంతరం సద్దుల బతుకమ్మ సంబరాల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆడుతున్న బతకమ్మ ఆటల్లో పాల్గొని వారితో కలిసి కోలాటం ఆడుతూ పాడుతూ సందడి చేశారు అనంతరం విజయదశమి పర్వదిన సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల నిర్వాహకులు గ్రంధి ప్రవీణ్ కుమార్ ను రాందాస్ నాయక అభినందించారు.ఈ విజయదశమి అందరి జీవితాల్లో ఆనందం నింపాలని విజయాలను అందించాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రంధి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నవ రాత్రుల కమిటీ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు దాతల ద్వారా కన్సోలేషన్ బహుమతులను గుడిపూడి లీలావతి కొనతం గీత బొడ్డు వరలక్ష్మి జాలాది ఉమా బొగ్గుల నాగమణి కి అందజేశారు. ఉత్తమ బతుకమ్మల మొదటి బహుమతి శీలం అఖిల భవాని రూ 5116 లను షీల్డ్ అందుకున్నారు ద్వితీయ బహుమతి బొగ్గుల భాగ్యలక్ష్మి రూ 3116 లను షీల్డ్ ను తృతీయ బహుమతి రూ 2116లు షీల్డ్ ను కొప్పు రావూరి ఝాన్సీ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాష్ట్ర పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీల వెంకట నర్సిరెడ్డి మిట్టపల్లి నాగి అందించారు. బతుకమ్మ పోటీల సెలక్షన్ కమిటీ సభ్యులు మిట్టపల్లి రాఘవరావు కొనతం ఉమా శంకర్రావు దొడ్డ వరప్రసాద్ రావు అనుమోలు భాస్కరరావు తాటికొండ రాము లగడపాటి కృష్ణమోహన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వైభవం అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ నాగభూషణం బండారి కృష్ణారావు తాటిపల్లి శ్రీనివాసరావు గ్రంధి పద్మ మిట్టపల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు

# వస్తా తెలంగాణకు వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని ఓడిస్తా




న్యూఢిల్లీ: జనస్వరాజ్ పార్టీ వ్యవస్థాపకుడు, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి వార్నింగ్ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌ను ఓడిస్తామని, రాహుల్ గాంధీ కాదు, ఆయన్ను ఎవరూ రక్షించలేరని ప్రశాంత్ కిషోర్ అన్నారు. బీహారీలను తక్కువ చేసి మాట్లాడిన రేవంత్‌కు గుణపాఠం చెబుతామన్నారు. టైమ్స్ నౌకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఈ ఏడాది చివరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రశాంత్ కిషోర్.. బీహారీలను ఉద్దేశిస్తూ రేవంత్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బీహారీలను కించపరుస్తూ రేవంత్ చేసిన వ్యాఖ్యలను కిశోర్ తప్పుపట్టారు. భగవంతుడు టైం ఇచ్చాడని, వాళ్ల లెక్క సరి చేస్తామన్నారు. బీహారీ ప్రజలను తిట్టే వ్యక్తికి సలహాలు ఇవ్వబోమని, వాళ్ల లెక్కను తర్వాత సెటిల్ చేస్తామన్నారు.తమ పార్టీని గెలిపించాలని కోరుతూ రేవంత్ రెడ్డి మూడుసార్లు తనను కలిసినట్లు ప్రశాంత్ కిషోర్ గుర్తు చేశారు. కానీ తామేమీ సాయం చేయలేదన్నారు. తొలిసారి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి .. బీహార్ ప్రజలను హేళన చేసే విధంగా మాట్లాడినట్లు తెలిపారు. బీహార్ ప్రజల డీఎన్ఏ.. తెలంగాణ ప్రజల డీఎన్ఏ కన్నా తక్కువ అని రేవంత్ పేర్కొనడాన్ని ఆయన తప్పుపట్టారు. బీహారీల డీఎన్ఏ ఖరాబైందన్న రేవంత్‌కు వచ్చే ఎన్నికల్లో తెలుస్తుందని, ఎవరి దిమాక్ ఖరాబైందో అప్పుడు చూపిస్తామని ప్రశాంత్ కిషోర్ అన్నారు.మేం ఎవరికీ భయపడం అని, రాహుల్ గాంధీ కాదు కదా, ఎవరికీ భయపడమన్నారు. బీహారీ ప్రజలను తిట్టే వ్యక్తుల కు బుద్ధి చెబుతామన్నారు. శక్తినంతా వాడి రేవంత్‌ను ఓడిస్తా నన్నారు. రాహుల్ గాంధీ కూడా రేవంత్‌ను కాపాడలేరన్నారు. బీహార్ ప్రజలను నిందించి, రాజనీతి చేస్తావా అని ప్రశ్నించారు. మేం ఎవరినైనా తిట్టామా అని ప్రశాంత్ అడిగారు. తెలంగాణకు వచ్చి మిమ్మల్ని ఓడిస్తామన్నారు. తెలంగాణ ప్రజల కన్నా బీహారీల డీఎన్ఏ తక్కువ అయితే, మరి మీరెందుకు వచ్చి సలహాలు తీసుకున్నారని రేవంత్‌ను ఆయన ప్రశ్నించారు.

# హైదరాబాద్‌లో పర్యటించనున్న కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్

హైదరాబాద్ : కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. (శుక్రవారం) హైటెక్స్‌లో జరగనున్న జీటో కనెక్ట్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ ఉదయం 11.30 గంటలకు ఆయన హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 12 గంటలకు జీటో కనెక్ట్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. 2.45 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టునుంచి ఆయన తిరుగు ప్రయాణం అవుతారు.పాకిస్తాన్‌కు హెచ్చరిక కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుజరాత్‌లోని భుజ్‌లో జరిగిన దసరా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'సర్ క్రీక్ సెక్టార్‌లో పాకిస్తాన్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా తీవ్ర పరిణామాలు ఉంటాయి. చరిత్రతో పాటు భౌగోళిక పరిస్థితులు కూడా మారిపోతాయి. చర్చలతో పరిస్థితులు చక్కదిద్దడానికి చాలా ప్రయత్నించాం. పాకిస్తాన్ ఉద్దేశ్యాలు ఏంటో అర్థం కావటం లేదు. సర్ క్రీక్‌లో మిలటరీని దించింది. దీంతో పాక్ ఉద్దేశ్యం ఏంటో అర్థం అయిపోయింది' అని అన్నారు.

# చార్మినార్ నీడలో గంజాయి బ్యాచ్ ఆగడాలు



హైదరాబాద్: హైదరాబాద్‌లో గంజాయి వినియోగం పెరిగిపోతోంది. ముఖ్యంగా పాతబస్తీ, చార్మినార్ ప్రాంతాల్లో దీని ప్రభావం తీవ్ర మవుతోంది. ఈ ప్రాంతాలలో గంజాయి బ్యాచ్‌లు విచ్చలవిడిగా తిరుగుతూ అరాచకం సృష్టిస్తున్నారు. స్థానిక ప్రజలతో పాటు వ్యాపారులను బెదిరిస్తూ.. అన్యాయంగా డబ్బులు వసూలు చేస్తూ.. రెచ్చిపోతున్నారు. ఈ బ్యాచ్‌లు తమకు మామూలు డబ్బులు ఇవ్వకపోతే దాడులు చేయడం, పదేపదే బెదిరించడం, రోజూ వచ్చి వసూళ్లకు పాల్పడటం సర్వసాధారణంగా మారింది. పాత బస్తీ, చార్మినార్ ప్రాంతాల్లో గంజాయి వినియోగం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ఫుట్‌పాత్ వ్యాపారులు, తోపుడు బండ్ల చిరు వ్యాపారులు.. ఈ గంజాయి బ్యాచ్‌ల ఆగడాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.రోజంతా కష్టపడి అమ్మితే వచ్చేది అంతంతమాత్రమే అని, దాన్ని కూడా గంజాయి బ్యాచ్ బెదిరించి లాక్కుంటున్నారని వ్యాపారులు వాపోతున్నారు. పోలీసులు స్పందించి రక్షించాలని కోరుతున్నారు. చార్మినార్ ప్రాంతం ప్రఖ్యాత పర్యాటక ప్రాంతం కావడంతో అక్కడికి వచ్చే పర్యాటకులు కూడా ఈ గంజాయి బ్యాచ్‌ల వేధింపులకు గురవుతున్నారు. వారి ఎదుటే రోడ్లపై గంజాయి బ్యాచ్‌లు రౌడీలుగా ప్రవర్తించడంతోపాటు.. పలు ప్రాంతా లను అడ్డాగా చేసుకుని. వసూళ్ల కోసం గుంపు లుగా కూర్చుంటున్నారు. దీంతో పర్యాటకులు భయంతో అక్కడ నిలబడలేకపోతు న్నారు.ఇలాంటి వారితో చార్మినార్ పర్యాటక రంగం కూడా దెబ్బ తింటోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటనలు పర్యాట కులకు ఇబ్బంది కలిగించడమే కాకుండా చిరు వ్యాపారులకు కూడా నష్టం తెచ్చిపెడుతున్నాయి. ఇలాంటి ఘటనలు తరచూ జరగ డంతో ప్రజలు భయాందోళనకు గురవు తున్నారు. స్థానిక పోలీసు అధికారులు, ప్రభుత్వ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థాని కులు కోరుతున్నారు. గంజాయి వినియోగాన్ని అరి కట్టడంతో పాటు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలంటున్నారు

# కామారెడ్డిలో కత్తిపోట్ల కలకలం

కామారెడ్డి: జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి కత్తిపోట్ల కలకలం రేపాయి. స్థానికంగా ఏర్పాటు చేసిన శాస్త్రి దుర్గామాత దాండియా వద్ద రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మద్యం మత్తులో ఉన్న యువకులు ఒకరిపై ఒకరు పరస్పరం కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో ఐదుగురు యువకులకు చేతులు, పొట్ట, వీపు భాగలలో గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు పోలీసులకు సమచారం అందించారు.సమాచారం అందుకన్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని రెండు గ్రూపులను చెదరగొట్టారు. అనంతరం గాయపడిన యువకులను చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఫలక్‌నుమా ఆర్వోబీ జాతికి అంకితం



హైదరాబాద్: హైదరాబాద్‌లోని పాతబస్తీ ప్రజలకు ఎన్నోఏళ్లుగా ఉన్న ట్రాఫిక్ సమస్యఈ రోజుతో కొంతవరకు తీరుతుంది. సికింద్రాబాద్‌ఫలక్‌నుమా(బ్రాడ్‌గేజ్ లైన్‌పై జీహెచ్ఎంసీ రూ.52.03 కోట్లతో నిర్మించిన రోడ్డు ఓవర్ బ్రిడ్జిని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. హైదరాబాద్‌లోని కొన్ని రక్షణ శాఖ భూములను కీలకమైన ప్రజా ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి విడిచిపెట్టడానికి సానుకూలంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చిన రక్షణ మంత్రిత్వ శాఖకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్, సికింద్రాబాద్ లో నివసిస్తున్న ప్రజలకు కీలకమైన మౌలిక సదుపాయాల అవసరాలను తీర్చడంలో, పౌర సౌకర్యాలను మెరుగుపరచడంలో రక్షణ శాఖ భూములు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి పొన్నంతెలిపారు. ప్రజా వినియోగం కోసం కొన్ని రక్షణ భూములను ఇవ్వడానికి అంగీకరించిన ందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్సీలు మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండీ, మీర్జా రహమత్ బేగ్ ఎమ్మెల్యేలు మహమ్మద్ ముబీన్, మీర్ జుల్ఫికర్ అలీ, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.నాలుగు వరుసల ఆర్ఓబీఇప్పటికే ఉన్న పాత ఆర్వోబీని పునరుద్ధరించి, దానికి సమాంతరంగా కొత్త వంతెనను నాలుగు వరుసలతో నిర్మించారు. బార్కస్ జంక్షన్ నుంచి ఫలక్‌నుమా బస్ డిపో, రైల్వే స్టేషన్, చార్మినార్ వైపు వాహనాల రాకపోకలు సులభం కానున్నాయి. గంటల తరబడి నిలిచిపోయే ట్రాఫిక్ సమస్య తొలగిపోనుంది.

# వైసీపీ నేత నాగార్జున యాదవ్ వీరంగం హెూటల్ యజమానిపై దాడి.



**పల్నాడు:** వైసీపీ నేత నాగార్జున యాదవ్ వీరంగం.. హెూటల్ యజమానిపై దాడి.పల్నాడు: సత్తెనపల్లి పట్టణంలో వైసీపీ నేత నాగార్జున యాదవ్ వీరంగం సృష్టించారు. గుడ్ మార్నింగ్ హెూటల్ యజమానిపై యనమల నాగార్జున యాదవ్ దాడికి పాల్పడ్డారు. సరైన సమయంలో టిఫిన్ అందించలేదని హెూటల్ యజమాని శేఖర్, సిబ్బందిపై ఆయన అనుచరులతో దాడకి దిగారు. ఈ ఘర్షణలో హెూటల్ సిబ్బందిలో ఇద్దరికి గాయాలయ్యాయి. తాను పిలిస్తే.. ఊళ్లకు ఊళ్ళు కదలి వస్తాయని హెూటల్ యజమాని శేఖర్‌కు నాగార్జున యాదవ్ వార్నింగ్ ఇచ్చారు.ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురైన యజమాని శేఖర్ పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురైన యజమాని శేఖర్ పోలీసులను ఆశ్రయించారు. సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో నాగార్జున యాదవ్‌పై ఫిర్యాదు చేశారు.సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో నాగార్జున యాదవ్‌పై ఫిర్యాదు చేశారు. శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. హెూటల్ యజమాని, సిబ్బందిపై దాడి చేసిన వారిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

# అంబేద్కర్ విగ్రహానికి నిప్పు



**అమరావతి, అక్టోబర్ 3:** చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి మంటలు అంటుకున్న ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఆరా తీశారు. వెదురుకుప్పం మండలం దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి మంటలు అంటుకున్న కారణంగా జరిగిన నష్టంపై ముఖ్యమంత్రి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విగ్రహానికి ఆనుకుని ఉన్న షెడ్డుకు ఆగంతకులు రాత్రి నిప్పు పెట్టడటంతో అంబేద్కర్ విగ్రహానికి నష్టం జరిగిందని అధికారులు వివరించారు. జాతీయ నేతల విగ్రహాలకు అవమానం జరిగేలా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు సీఎం.ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేస్తున్నారని ముఖ్యమంత్రికి అధికారులు తెలియజేశారు. ఘనటపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.కాగా.. చిత్తూరు జిల్లా దురుకుప్పం మండలం దేవలంపేటలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడంపై స్థానిక దళిత సంఘాలు, నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

# తాడిపత్రిలో ఉద్రిక్తత పెద్దారెడ్డిని అడ్డుకున్న పోలీసులు



**అనంతపురం:** తాడిపత్రిలో మరోసారి ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకు న్నారు. వివాహానికి హాజరయ్యేందుకు వెళు తుండగా.. కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీ సులు నిర్బంధించారు. తాడిపత్రి పట్ట ణంలోని పుట్లూరు రహ దారిలో పెదా ల్డిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు పెద్దారెడ్డికి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ మేరకు పోలీసులపై పెద్దారెడ్డి నిప్పులు చెరిగారు.తాను వివాహానికి వెళ్తానని పోలీసులకు ముందే లేఖ ద్వారా సమాచారం ఇచ్చానని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తెలిపారు. పోలీసులకు ముం దస్తు సమాచారం ఇచ్చినా.. ఎందుకు అడ్డుకున్నారో చెప్పాలని నిలదీశారు. దీంతో చాలసేపటి వరకు పోలీసులకు పెద్దారెడ్డికి మధ్య మాటల యుద్ధం కొనసాగింది. కొద్దిసేపటి తరువాత చేసేద మిలేక.. కేతిరెడ్డి పెద్దారెడ్డి వివాహ కార్యక్రమానికి వెళ్లకుండానే తిరిగి తన ఇంటికి వెళ్లిపోయారు.

# మలేషియా ప్రతినిధులతో నారాయణ కీలక భేటీ



**అమరావతి, అక్టోబర్ 3:** సచివాలయంలో మలేషియా ప్రతినిధులతో మంత్రి నారాయణ , సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు(శుక్రవారం) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మలేషియాలోని సెలాంగార్ స్టేట్ ఎక్స్‌కో మంత్రి పప్పారాయుడు, క్లాంగ్ ఎంపీ గనబతిరావ్, మలేషియా - ఆంధ్రా బిజినెస్ ఛాంబర్ ప్రతినిధులు పాల్గొన్నారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తర్వాత భేటీ జరుగుతోంది. అమరావతి నిర్మాణం గురించి మలేషియా బృందానికి మంత్రి వివరించారు. రెండున్నరేళ్లలో అమరావతి రాజధాని రెండున్నరేళ్లలో అమరావతినిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచలో టాప్ 5 రాజధానుల్లో అమరావతిని ఒకటిగా రూపుదిద్దుతామని వివరించారు. అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు మలేషియాకు చెందిన పలు ప్రైవేట్ సంస్థలు ఆసక్తి చూపారు. రాబోయే 5 ఏళ్లలో 6000 నుంచి 10000 కోట్ల పెట్టుబడులు పెట్టేలా పలు ప్రాజెక్ట్‌లను మంత్రి నారాయణకు మలేషియా ప్రతినిధులు వివరించారు.

# వరద పరిస్థితులపై హెూంమంత్రి అనిత ఆరా




**అమరావతి, అక్టోబర్ 3:** భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగిన నేపథ్యంలో శ్రీకాకుళం, మన్యం, విజయనగరం కలెక్టర్లు, ఎస్పీలతో హెూంమంత్రి వంగలపూడి అనిత (శుక్రవారం) సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత వరద పరిస్థితులపై ఆరా తీశారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ 24/7 అలెర్ట్‌గా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని... ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. వరద సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ సిబ్బంది వెంటనే స్పందించాలన్నారు.వంశధార, నాగావళి నది లోతట్టు ప్రాంత ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక మెసేజ్లు పంపాలని ఆదేశించారు. విపత్తుల సమాచారం, సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలన్నారు. విపత్తుల సంస్థ హెచ్చరిక సందేశం వచ్చినప్పుడు ప్రజలు సురక్షితమైన భవనాల్లో ఉండాలని హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సూచనలు చేశారు.మరోవైపు వంశధా నది పరివాహక ప్రాంతంలో దిగువున ఉన్న గ్రామ ప్రజలకు మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేయడమైనని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రకటించారు. వంశధార నదికి గొట్ట బ్యారేజ్ వద్ద దిగువకు 1, 04, 891 క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అధికారులు ఎప్పకప్పుడు సమాచారం తెలియజేయాలని కలెక్టర్ స్వప్నిల్ ఆదేశించారు.

# ఆత్మనిర్బర్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ కార్యక్రమాలు



**రాజమండ్రిఅక్టోబరు3:** ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. భారతదేశం అనేక విదేశీ సవాళ్లని ఎదుర్కొంటున్నా.. మోదీ ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందని ఉద్ఘాటించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ రంగంలో విదేశాలకు ఎగుమతులు పెరిగాయని గుర్తుచేశారు పీవీఎన్ మాధవ్.(శుక్రవారం) రాజమండ్రి సుబ్రహ్మణ్యం మైదానంలో ఖాదీ సంతను పీవీఎన్ మాధవ్ సందర్శించారు. ఖాదీ వస్త్రాలు వినియోగిస్తామని పీవీఎ న్ మాధవ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మీడియాతో మాట్లాడారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జీఎస్టీ గురించి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జీఎస్టీ 2.0ని కాంగ్రెస్ రాష్ట్రాలు కూడా అంగీక రించిన విషయం రాహుల్ గాంధీకి తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు పీవీఎన్ మాధవ్.దేశ ఆర్థిక స్వావలంబన కోసం మరోసారి స్వదేశీ ఉద్యమం చేపట్టామని నొక్కిచెప్పారు. కూటమి ప్రభుత్వం సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీ యమని ప్రశంసించారు. తగ్గించిన జీఎస్టీని ఆరు సంవత్సరాల వరకు కేంద్రమే భరిస్తోందని తెలిపారు.పెట్రోల్‌పై జీఎస్టీని తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించట్లేదని చెప్పుకొచ్చారు. పెట్రోల్‌పై కేంద్రం విధిస్తున్న జీఎస్టీ 18 శాతమే నని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వాలు విధించే జీఎస్టీ దీనికి రెండు రెట్లు అదనంగా ఉంటోందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా పెట్రోల్‌పై కూడా ఒకే రేటును తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

# తిరుపతికి ఉగ్ర బెదిరింపులు విస్తృత తనిఖీలు



**తిరుపతి, అక్టోబర్ 3:** తిరుపతిలో ఉగ్రవాదుల బాంబు బెదిరిం పులు తీవ్ర కలకలం రేపుతోంది. ఉగ్రవాదుల బెదిరింపులతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తిరుపతిలోని పలు ప్రాంతాల్లో బాంబు డిస్పోజల్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రెండు అనుమానాస్పద మెయిల్స్‌తో పోలీసులు తనిఖీలు నిర్వహి ంచారు. తమిళనాడు కేంద్రంగా ఐఎస్ఐ, మాజీ ఎల్‌టీటీఈ మిలి టెంట్లు కుట్ర పన్నినట్లు బెదిరింపులు చేస్తూ గుర్తుతెలియని వ్యకు లు మెయిల్ పంపారు. తిరుపతిలో నాలుగు ప్రాంతాల్లో ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలను పేల్చబోతున్నట్లు బెదిరింపులకు దిగారు.ఈ క్రమంలో అప్రమత్తమైన పోలీసులు తిరుపతిలో ఆర్టీసీ బస్టాండ్, శ్రీనివాసం, విష్ణు నివాసం, కపిలతీర్థం, గోవిందరాజుల స్వామి ఆలయం ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. జడ్జిల నివాస సముదాయం, కోర్టు ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ నెల 6న సీఎం చంద్రబాబు నాయుడుతిరుపతి పర్యటన నేప థ్యంలో వ్యవసాయ కళాశాల హెలిప్యాడ్ వద్ద తనిఖీలు చేశారు. అలాగే తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుమల, శ్రీకాళహస్తి దేవస్థానాల్లోనూ బీడీ టీమ్స్ సోదాలు నిర్వహించింది. తిరుపతికి బాంబు బెదిరింపు రావడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వాటిని నమొద్దు: ఎస్పబా ంబు బెదిరింపులపై జిల్లా ఎస్పీ సుబ్బరా యుడు మాట్లాడుతూ.. ఈ మెయిల్స్ ద్వారా వివిధ రాష్ట్రాలలో బాంబులు పెట్టినట్లు బెదిరి ంపులు వచ్చా యన్నారు. కొద్ది రోజుల క్రితం తిరుపతి జిల్లాకు కూడా ఇలాంటి బెదిరింపు ఈ మెయిల్ వచ్చిందని అన్నారు. బెదిరింపుల నేపథ్యంలో జిల్లా పోలీసులు అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ మెయిల్స్ సమాచారంపై కేసు నమోదు చేసి.. తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భక్తులు, ప్రజలు భయభ్రాంతులకు గురికావద్దని.. అపోహలు, ఊహాగానాలను నమొద్దని ఎస్పీ సుబ్బరాయుడు సూచించారు.

# ఏపీలో ఆ జిల్లాకు మహర్దశ ఫ్యూచర్ పెట్టుబడులకు హబ్



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపిస్తున్న సంగతి తెలిసిందే. గూగుల్, కాగ్నిజెంట్, టీసీ ఎస్ వంటి ఐటీ సంస్థలతో పాటుగా రిలయన్స్, లులూ వంటి ప్రముఖ సంస్థలు కూడా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మరో గుడ్ న్యూస్ వినిపించారు. రాష్ట్రంలో త్వరలోనే ఏరో స్పేస్, డిఫెన్స్ ఎకో సిస్టమ్ ఏర్పాటు కానుందని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. అనంతపురంలో డిఫెన్స్ ఎకో సిస్టమ్, ఏరో స్పేస్ ఏర్పాటు కానుందని తెలిపారు. కర్ణాటక రాజధాని బెంగళూరు ఉత్తర దిశగా ఇండస్ట్రీలు విస్తరిస్తున్న నేఎ´థ్యంలో.. అనంతపురం భవిష్యత్తులో కొత్త పెట్టుబడులకు హబ్‌గా మారుతుందని నారా లోకేష్ అంచనా వేశారు. బెంగళూరుకు దగ్గరగా ఉండటంతో పెట్టుబడులకు అనంతపురం అనుకూల ప్రాంతంగా మారిందని నారా లోకేష్ అభిప్రాయపడ్డారరూ.174 కోట్లతో ఏడు రోడ్ల నిర్మాణం. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అనంతపురం జిల్లా పెట్టుబడులకు హబ్‌గా మారుతుందని ఏపీ మంత్రి నారా లోకేష్ జోస్యం చెప్పారు. బెంగళూరు ఉత్తరం వైపుగా పరిశ్రమల ఏర్పాటు జరుగుతోందన్న నారా లోకేష్.. ఈ క్రమంలోనే అనంతపురం జిల్లా పెట్టుబడులకు అనుకూలంగా మారిందని అన్నారు. మరోవైపు బెంగళూరును వద్దనుకునే కంపెనీలు ఏపీకి రావాలంటూ నారా లోకేష్ ఇటీవల కోరుతున్న సంగతి తెలిసిందే.ఆ చుట్టుపక్కల ప్రాంతాల రూపురేఖలు మారిపోతాయ్. !బెంగళూరులోని కంపెనీలు ఉత్తర బెంగళూరు, వైట్ ఫీల్డ్ వైపు వెళు న్నాయంటూ వచ్చిన ఓ నివేదికపై మంత్రి నారా లోకేష్ ఈ విధంగా స్పందించారు. బెంగళూరుకు కొంచెం ఉత్తరం వైపు వస్తే అనంతపురం పెట్టుబడులకు అనుకూల ంగా ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు అనంతపురం జిల్లాకు సంబంధించి పలు రంగాలలో పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయి. హార్టికల్చర్, హాస్పిటాలిటీ, విండ్ఎనర్జీ వంటి రంగాలలో పెట్టుబడులకు అనంత అనుకూలంగా ఉంది. అనంతపురం జిల్లాలో ఎక్కువగా అరటి, టొమాటో, మిరప, మామిడి సాగు చేస్తుంటారు.ఈ నేపథ్యంలో వీటి ప్రాసెసింగ్, కోల్డ్ స్టోరేజీకి సంబంధించిన పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయి. ఇక బెంగళూరు-హైదరాబాద్ జాతీయ రహదారి జిల్లా మీదుగా వెళ్తూ ఉండటంతో హాస్పిటాలిటీ రంగంలో పెట్టుబడులకు కూడా అవకాశాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# గ్యాంగ్‌రేప్ దుర్మార్గులను చిత్తూరు పోలీసులు ఏం చేశారో చూశారా



**చిత్తూరు జిల్లా:** మురకంబట్టు ప్రాంతంలో మైనర్ బాలికపై సామూహిక అత్యాచార ఘటనలో ముగ్గురు నిందితులను చిత్తూరు జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. నగరవనంలో ఒంటరిగా ఉన్న ప్రేమజంటను అటవీశాఖ సిబ్బంది పేరుతో బెదిరించి నిందితులు దారుణానికి పాల్పడ్డారు.. ప్రేమికుడిని నిర్బంధించి యువతిపై అత్యాచారానికి పాల్పడి, రికార్డు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు.. శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా నిందితు లకు బేడీలు వేసి నడిరోడ్డుపై కిలోమీటర్ మీర నడిపించి తీసుకె ళ్లారు. ఈ క్రమంలో.. ప్రజలు శాపనార్థాలు పెడుతూ నిందితుల్ని తిట్టిపోశారు. కిశోర్, మహేష్, హేమంత్‌ని నిన్న గుడిపా లరోడ్డులో అరెస్ట్ చేసిన పోలీసులు.. నిందితులపై పోక్సో, అట్రా సిటీ, రాబరీ, హత్యాయత్నం, కిడ్నాప్ సెక్షన్లు నమోదు చేశా రు.ఒంటరి అమ్మాయిలు, ప్రేమ జంటలను లక్ష్యంగా చేసుకొని వారి గోప్యతను వీడియోలు తీసి వారిని బెదిరించి వారి వద్ద నగ దును దోచుకొని వారిని శారీరకంగా అనుభవించే వారని పోలీ సులు తెలిపారు. చిత్తూరులోని మురకంబట్టు ప్రాంతంలో 25-09-2025న మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనలో.. ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి ముగ్గురు నిందితులు మహేష్, కిషోర్, హేమంత్ ప్రసాద్ ను అరెస్ట్ చేసినట్లు చిత్తూరు తాలుకా పోలీసులు వెల్లడించారు.ఈ నెల 25-09-2025న మురకంబట్టు నగరవనం పార్కులో ఒంటరిగా ఉన్న ప్రేమజంటపై ముగ్గురు వ్యక్తులు దాడి చేసి, వారి వద్దనున్న విలువైన వస్తువులను దోచుకుని, గాయపరచడంతో పాటు బాలికపై అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో బాధిత యువకుడు 29-09-2025న చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. తాలూకా ఎస్.ఐ. మల్లికార్జున కేసు నమోదు చేశారు. అనంతరం బాధిత బాలిక ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్‌లో 30-09-2025న పోక్సోతోపాటు.. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దీనిపై జిల్లా ఎస్పీ తుషార్ డూడి, %ఖూా% ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్‌డివిజన్ డి.ఎస్.పి. టి. సాయినాథ్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు బెంగుళూరు తదితర ప్రాంతాలలో గాలింపు చేపట్టారు. తాజాగా అందిన సమాచారం ఆధారంగా, చిత్తూరు పట్టణంలోని చెన్నమ్మ గుడిపల్లి రహదారి వద్ద వాకర్స్ అసోసియేషన్ నిర్మించిన యోగ అరుగుల సమీపంలో నిందితులను అరెస్టు చేశారు.1 మహేష్: 2019లో చిత్తూరు తాలూకా పరిధిలో ఒక మైనర్ అమ్మాయిని ఈవ్‌టీజింగ్ చేసిన కేసులో నిందితుడిగా ఉన్నాడు. %ూా%2 కిషోర్: 2022లో పట్టణంలోని ఒక వైన్‌షాప్‌లో పనిచేస్తూ, అక్కడి మద్యం బ్లాక్‌లో విక్రయిస్తున్నాడని కేసు నమోదు అయింది.కాలక్షేపం కోసం పార్కుకు వచ్చే ప్రేమ జంటలను లక్ష్యంగా చేసుకొని.. వారి గోప్యతను వీడియోలు తీసి వారిని బెదిరించి. వారి వద్ద నగదును దోచుకొని, శారీరకంగా అనుభ వించడం వీరి నేర ప్రవృత్తి అని పోలీసులు తెలిపారు. ముదా యిలను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుండి వారి మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇటువంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా ఉండేందుకు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు నిర్మానుష్య ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు బలోపేతం చేసి, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, పోలీసులకు సహకరించాలని సూచించారు.బహిరంగ ప్రదేశాలలో పార్కులకు వచ్చే ప్రేమికులు హద్దులు మీరకుండా ఉండాలని, విద్యా ఉద్యోగాలపై దృష్టిపెట్టాలని.. విద్యాసంస్థలు దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బాలికల తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు.

# బయటి షాక్‌లను తట్టుకోవడంలో భారత్ సామర్థ్యం బలమైనది



**న్యూఢిల్లీ :** ప్రపంచ ఆర్థికవ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇలాంటి తరుణంలో బయటి నుంచి ఆకస్మికంగా తగిలే షాక్‌లను తట్టుకోవడంతో భారత్ సామర్థ్యం బలంగా ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్-2025లో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్మలాసీతారామన్ మాట్లాడుతూ. ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయని, ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తంచేశారు. ఇవి భారత్‌కు కూడా దెబ్బేనని, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం భారత్‌కు ఉందని అన్నారు.దేశ ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోందని నిర్మలాసీతారామన్ చెప్పారు. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరగ రాస్తున్నాయని అన్నారు. గతంలో బలంగా ఉన్న సంబంధాలు ఇప్పుడు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయని చెప్పారు. అయితే భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందని చెప్పారు.

# పాక్‌కు చెందిన ఎఫ్-16, జే-17 యుద్ధ విమానాలను కూల్చేశాం: ఎయిర్ ఫోర్స్ చీఫ్





**న్యూఢిల్లీ :** ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్‌కు చెందిన ఎఫ్-16, జే-17 యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు భారతీయ వైమానిక దళ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. అమెరికా తయారీకి చెందిన ఎఫ్-16, చైనా తయారీకి చెందిన జే-17 విమానాలను ధ్వంసం చేసినట్లు ఆయన వెల్లడించారు. పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌లో ఉన్న ఉగ్ర స్థావరాలపై దాడిలో భాగంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. భారతీయ యుద్ధ విమానాలను కూల్చినట్లు పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. తమ దేశ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పాక్ ఆర్మీ ఆ ప్రచారం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.కాల్పుల విరమణ పాటించాలని పాకిస్థాన్ కోరిందన్నారు. అమాయక ప్రజల్ని చంపిన ఉగ్రవాదులు ఆపరేషన్ సింధూర్ ద్వారా భారీ మూల్యం చెల్లించుకున్నట్లు ఎయిర్ ఫోర్స్ చీఫ్ వెల్లడించారు. మనం మన లక్ష్యాన్ని సాధించిన అంశాన్ని ప్రపంచం ప్రత్యక్షంగా వీక్షించిందన్నారు. సుమారు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న టార్గెట్లను కూడా ఛేధించామన్నారు. ఆ తర్వాతే పాకిస్థాన్ కాల్పుల విమరణ ప్రతిపాదన చేసిందన్నారు. భారతీయ వైమానిక దళ రక్షణ వ్యవస్థలపై అమర్ ప్రీత్ సింగ్ ప్రశంసలు కురిపించారు. సుమారు 100 గంటల పాటు సాగిన సంక్షోభ సమయంలో పాకిస్థానీ మిస్సైళ్లు, డ్రోన్లను మన రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా ఢీకొట్టిందన్నారు.ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఓ వార్నింగ్ ఇచ్చారు. రాబోయే తరాల్లో సైనిక యుద్ధ నీతి మారబోతోందన్నారు. గత యుద్ధాలతో పోలిస్తే రాబోయేవి భిన్నంగా ఉంటాయన్నారు. దాని కోసం ప్రిపేరై ఉండాలన్నా రు.పాకిస్థాన్‌లో ఉన్న అనేక ఎయిర్‌ఫీల్డ్‌లను టార్గెట్ చేశామని, ఆ దాడుల కనీసం నాలుగు ప్రదేశాల్లోని రేడార్లు, రెండో చోట్ల కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, రెండు చోట్ల రన్‌వేలు ధ్వంసం అయినట్లు ఏపీ సింగ్ వెల్లడించారు. మూడు వేర్వేరు స్టేషన్లకు చెందిన మూడు హ్యాంగర్లు కూడా ధ్వంసమైనట్లు చెప్పారు. సీ-130 క్లాస్ విమానంతో పాటు నాలుగైదు యుద్ధ విమానాలు ధ్వంసం అయ్యాయన్నారు. వీటిల్లో ఎఫ్-16లు ఉన్నట్లు చెప్పారు. ఆ సమయంలో వాటిని మెయింటెనెన్స్ చేసి ఉంటారని అభిప్రాయపడ్డారు. పాక్‌కు చెందిన ఓ ఎస్ఏఎమ్ సిస్టమ్ కూడా ధ్వంసమైందన్నారు. ఓ సుదీర్ఘ దాడి చేశామని, 300 కిలోమీటర్ల రేంజ్‌లో ఉన్న ఎయిర్‌క్రాఫ్ట్‌ను పేల్చామన్నారు. ఎఫ్-16, జేఎఫ్17 క్లాస్‌కుఅయిదుసిస్టమ్స్‌ను ధ్వంసం చేసినట్లు ఏపీ సింగ్ చెప్పారు.

# జన్‌ధన్ ఖాతాదారులకు బిగ్ అలర్ట్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 03:** జన్‌ధన్ యోజన ద్వారా బ్యాంక్ అకౌంట్లు పొందిన ఖాతాదారులకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియ కీలక సూచన చేసింది. ఈ ఖాతాలకు రీ కేవైసీ చేయాల్సి ఉందని స్పష్టం చేసింది. ఈ రీకేవైసీకి సెప్టెంబర్ 30వ తేదీ వరకు గడువు విధించినట్లు వెల్లడించింది. ఈ క్రమంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు పంచాయతీ స్థాయిలో రీ కేవైసీ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు.. వాటిని వినియోగించుకోవాలని ఆర్‌బీఐ సూచించింది. ఈ క్యాంపుల్లో రీ కేవసీతోపాటు మైక్రో ఇన్సూరన్స్, పెన్షన్ పథకాలపై సైతం దృష్టి సారించినట్లు వెల్లడించింది. ఇంతకీ రీకేవైసీ అంటే ఏమిటంటే.రీ కేవైసీ అనేది ఖాతాదారుల వ్యక్తిగత వివరాలు, చిరునామా తదితర అంశాలను అప్ డేట్ చేసే ప్రక్రియ. మీ కేవేసీ గడువు తేదీ ముగిసినా లేదా మీకు సంబంధించిన వివరాలు మారినా.. నిబంధనల ప్రకారం బ్యాంక్ కు తాజా సమాచారం అందించాల్సి ఉంటుంది. ఈ జన్‌ధన్ ఖాతాలు తెరిచి 10 ఏళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో ఈ రీకేవైసీ ప్రక్రియన చేపడుతున్నారు. ఈ సదుపాయాన్ని ఆయా క్యాంపుల్లో వినియోగించుకోవచ్చు. అలాగే ఆన్‌లైన్‌లోనూ రీకేవైసీని పూర్తి చేసే సౌకర్యాన్ని ఆర్‌బీఐ కల్పించింది.అత్యధిక ఖాతాలు.. ఆ బ్యాంకులోనే.అయితే ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఒకటైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ)లో జన్‌ధన్ ఖాతాలు అత్యధిక సంఖ్యలో ఉన్నాయి. మీ జన్‌ధన్ ఖాతా ఈ బ్యాంకు శాఖలో ఉన్నట్లు అయితే.. ఆన్‌లైన్‌లోనూ రీ కేవైసీ చేసుకునే వెసులుబాటును కల్పించింది. అందుకోసం ఎస్‌బీఐ నెట్ బ్యాంకింగ్ ద్వారా లాగిన్ కావాల్సి ఉంది.ఇంతకీ జన్‌ధన్ ఖాతాలు అంటే ఏమిటీ?2014లో ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో నిరుపేద భారతీయులకు సైతం బ్యాంకు ఖాతా సౌకర్యం కల్పించాలనే ఉదేశ్యంతో ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. దేశంలో ప్రతి కుటుంబానికి ఒక్క బ్యాంకు ఖాతా ఉండాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ ఖాతాల ద్వారా ప్రజలు భద్రంగా తమ నగదును పొదుపు చేసుకోవడం, బ్యాంకు రుణాలు పొందడం సులభతరం చేసింది. ఈ ఖాతాల్లో పైసా నగదు లేకుండా నిర్వహించుకునే వెసులుబాటును సైతం కల్పించింది. ఇటీవల ఈ ఖాతాలు ఉన్న ఖాతాదారులకు చెక్కు సౌకర్యాన్ని సైతం కల్పించారు.

# ఉగ్రవాదాన్ని ఆపకపోతే ప్రపంచ పటం నుంచి తుడిచేస్తాం



**అనూప్‌గఢ్:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థానకు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం నాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పానర్స్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్ లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మక, అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు.' ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి' అని జనరల్ ద్వివేది అన్నారు. బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాల్లో శుక్రవారం నాడు ఉపేంద్ర ద్వివేది పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీని యర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశం అయ్యారు. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్సలెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# బిహార్ తుది జాబితాలో మహిళా ఓటర్లకు భారీగా గండి



**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను పూర్తి చేసిన ఎన్నికల కమిషన్ తుది ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 30న ప్రచురించింది. ఆ ప్రకారం తుది జాబితాలో మొత్తం అర్హులైన బిహార్ ఓటర్ల సంఖ్య 7.42 కోట్లకు చేరింది. ఆసక్తికరంగా ఈసారి తొలగింపునకు గురైన వారిలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు.ఓటర్ల తుది జాబితాలో పురుష ఓటర్ల తగ్గుదల 3.8 శాతానికి అంటే 15.5 లక్షలుగా ఉండగా, మహిళా ఓటర్ల తగ్గుదల 6.1 శాతానికి అంటే 22.7 లక్షలుగా ఉంది. బిహార్ ఎన్నికల్లో గెలుపు ఓటములను మహిళా ఓటర్లు ప్రభావితం చేసే అవకాశాలు మెండు. ప్రధాన పార్టీలు, కూటములు ముఖ్యంగా మహిళా ఓటర్లను కీలకంగా భావిస్తూ ప్రచారం సాగిస్తుంటాయి. ఇటీవలే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మహిళల కోసం ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను బిహార్‌లో ప్రకటించారు. మహిళల స్వయం ఉపాధి కోసం ఉద్దేశించిన ఈ పథకం కింద 75 లక్షల మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున వారి అకౌంట్లలో జమ చేశారు.జిల్లాల వారీ ట్రెండ్స్ఓటర్ల తుది జాబితా ప్రకారం అత్యధికంగా మహిళా ఓటర్లను గోపాల్‌గంజ్‌లో తొలగించారు. ఇక్కడ 15.1 శాతం అంటే 1.5 లక్షల ఓటర్లను తొలగించారు. జనవరిలో అది 10.3 లక్షలుగా ఉండగా, తుది జాబితాలో ఆ సంఖ్య 8.3 లక్షలకు ఖరారైంది. మహిళా ఓటర్ల తొలగింపులో రెండో స్థానంలో మధుబని ఉంది. ఇక్కడ 1.3 లక్షల మంది మహిళలను ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. మూడో స్థానంలో పూర్వి చంపారన్ ఉండగా, ఇక్కడ 1.1 లక్షల మహిళా ఓటర్లను తొలగించారు. ఆ తర్వాత స్థానంలో సారణ్, భాగల్‌పూర్ ఉన్నారు. ఇక్కడ చెరో లక్ష మంది మహిళా ఓటర్లను తొలగించారు. ఆసక్తికరంగా ఈ ఐదు ప్రాంతాలు పొరుగు రాష్ట్రం లేదా దేశానికి సరిహద్దు జిల్లాలుగా ఉన్నారు. గోపాల్‌గంజ్, సరన్‌లు ఉత్తరప్రదేశ్ సరిహద్దు జిల్లాలుగా, మధుబని, పూర్వి చంపరన్ జిల్లాలు నేపాల్‌కు, భగల్‌పూర్ జిల్లా జారా?ండ్‌కు సరిహద్దులో ఉన్నాయి.మహిళలతో పోలిస్తే తక్కువే అయినా పురుష ఓటర్లు గణనీయంగా తొలగింపునకు గురైన జిల్లాలో మధుబని, పాట్నా, శరణ్, పూర్వి చంపరన్, గోపాల్‌గంజ్ ఉన్నాయి. మధుబనిలో 95,000 పురుష ఓటర్లను తొలగించగా, పాట్నాలో 90,000, సారణ్‌లో 86,000, పూర్వ చంపరన్‌లో 85,000, గోపాల్‌గంజ్‌లో 80,000 పురుష ఓటర్లను తొలగించారు.పురుష, స్త్రీ ఓటర్లు ఎక్కువగా తొలగించబడిన ఆరు జిల్లాల్లో గోపాల్‌గంజ్, మధుబని, పూర్వి చంపరన్, సారణ్, భగల్‌పూర్, పాట్నా ఉన్నాంయి. ఈ ఆరింట్లో 59 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ 59 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 25 స్థానాలను మహా ఘట బంధన్ () గెలుచుకోగా, ఎన్డీయే () 34 సీట్లు గెలుచుకుంది. ఎన్నికల అనంతరం సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డవలపింగ్ సొసైటీస్ () చేపట్టిన సర్వే ప్రకారం 38 శాతం మహిళలు ఎన్డీయేకు ఓటువేయగా, 37 మంది ఎంజీబీకి సపోర్ట్ చేశారు. పురుషుల్లో 36 శాతం ఎన్డీయేకు ఓటు వేయగా, 38 శాతం ఎంజీబీకి వేశారు. పోటీ రసవత్తరంగా ఉండటంతో ఎంజీబీపై ఎన్డీయే 11,500 ఓట్ల లీడింగ్‌లో ఉంది. గత ఎన్నికల్లో లీడింగ్ మార్జిన్ తక్కువగా ఉండటం, ఇప్పుడు గణనీయంగా మహిళా ఓటర్లను తొలగించడం త్వరలో జరుగనున్న ఎన్నికల్లో పార్టీలు లేదా కూటములపై ఆ మేరకు ప్రభావం చూపనుందనేది ఆసక్తికరంగా మారింది.

# పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో తీవ్ర ఉద్రిక్తత, ప్రత్యేక దేశం డిమాండ్



**పాక్ :** పాక్ ఆక్రమిత కశ్మీర్ తీవ్ర ఉద్రిక్తతలతో అల్లకల్లోలంగా మారింది. లోయంతా ప్రత్యేక దేశం డిమాండ్లు పెల్లుబికుతున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించిన పాకిస్తాన్ ప్రభుత్వం హుటాహుటీన ఒక ప్రత్యేక కమిటీని నియమించింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ 8 మంది సభ్యులతో కమిటీని ముజఫరాబాద్‌కు పంపారు. ప్రస్తుత పరిస్థితుల్లో చర్చల మార్గమే మంచిదని షెహబాజ్ ఈ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం.ఈ బృందంలో అహసన్ ఇక్బాల్, అమిర్ ముఖ్తార్, రాజా పర్వేజ్ అష్రఫ్‌లు కీలక సభ్యులుగా ఉన్నారు. పాక్ పాలిత కశ్మీర్లో లా అండ్ ఆర్డర్ పరిస్థితి మీద తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని షరీఫ్, పారదర్శక పరిశోధనకు ఆదేశించారు. ఈ అల్లర్లు ఆర్థిక అసంతృప్తి, రాజకీయ అణచివేతలకు వ్యతిరేకంగా ఈ స్థితికి చేరాయని ప్రధాని నమ్ముతున్నట్టు తెలుస్తోంది.ఇలా ఉండగా, పాక్ దళాలతో జరిగిన తాజా ఘర్షణల్లో ఇప్పటి వరకూ 10 మందికి పైగా స్థానిక ప్రజలు మరణించారు. డజన్ల కొద్దీ జనం తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే నిన్న ముజఫరాబాద్‌లో సివిల్ సొసైటీ అలయన్స్‌తో ప్రభుత్వ బృందం ఉన్నత స్థాయి చర్చలు జరిపింది. శుక్రవారం కూడా చర్చలు కొనసాగుతున్నాయి.

# టీవీకే పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు ఆగ్రహం



**కరూర్ :** తమిళనాడులోని కరూర్‌లో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందిన విషయం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణ చేపట్టాలని మద్రాస్ హైకోర్టులో టీవీకే పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఈ పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.విచారణ ప్రారంభ దశలోనే సీబీఐ దర్యాప్తు కోరడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. న్యాయస్థానాలను రాజకీయ వేదికలుగా మార్చకూడదని హెచ్చరించింది. ప్రభుత్వాలతో పాటు ప్రజలకూ అవగాహన, బాధ్యత ఉండాలని సూచించింది. ముఖ్యంగా ఇలాంటి పెద్ద సమావేశాలకు హాజరుకావడానికి ముందుగా ఆలోచించి, జాగ్రత్తలు తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది.కరూర్ ఘటనపై ఇప్పటికే విచారణ ప్రారంభమైందని, అవసరమైతే తదుపరి దశలో సరైన చర్యలు తీసుకోవచ్చని కోర్టు అభిప్రాయపడింది. ప్రజల ప్రాణాలకు భంగం కలిగించే సంఘ టనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని కూడా హైకోర్టు ఆదేశించింది.

# రాముడు ఎవరో, లక్ష్మణుడు ఎవరో తేజస్వీ అర్థం చేసుకోవాలి




**పాట్నా:** బీహార్ మాజీ మంత్రి, లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తన తమ్ముడు తేజస్వీ యాదవ్‌ను విమర్శించారు. రాముడు ఎవరో, లక్ష్మణుడు ఎవరో ఆయన అర్థం చేసుకోవాలని అన్నారు. ఆర్జేడీతోపాటు కుటుంబం నుంచి బహిష్కరణకు గురైన తేజ్ ప్రతాప్ యాదవ్, జనశక్తి జనతాదళ్ అనే సొంత పార్టీని స్థాపించారు. ఈ నేపథ్యంలో తేజస్వీ యాదవ్ తన అన్నపై పలు ఆరోపణలు చేశారు. ఆయన ఆర్జేడీలో ఉన్నప్పుడు తన సన్నిహితులను రెబల్ అభ్యర్థులుగా ఎన్నికల బరిలో దించినట్లు విమర్శించారు.కాగా, తేజ్ ప్రతాప్ యాదవ్ దీనిపై స్పందించారు. లక్ష్మణుడి మాదిరిగా తేజస్వీ యాదవ్ వ్యవహరించాలని సూచించారు. 'రాముడి విషయంలో లక్ష్మణుడు చేసినట్లుగానే తమ్ముడిగా మర్యాదతో వ్యవహరించాలి. జైచంద్ లాంటి వ్యక్తులే ఆయనను తప్పుదారి పట్టిస్తున్నారు' అని అన్నారు.మరోవైపు హసన్‌పూర్ ఎమ్మెల్యే అయిన తేజ్ ప్రతాప్ త్వరలో జరుగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహువా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని తెలిపారు. తమ్ముడు తేజస్వీ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాఘోపూర్ నియోజకవర్గం పక్కనే ఉన్న ఈ స్థానం నుంచి 2015 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ఆయన పోటీ చేశారు.

# తమిళనాడులో భారీ అగ్ని ప్రమాదం




**తిరువళ్లూరు జిల్లా, అక్టోబరు3 :** తమిళనాడురాష్ట్రంలోని తిరువళ్లూరు జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. పెద్దపాలయం సమీపంలోని ఎర్నాకుప్పం అగరబత్తి ఫ్యాక్టరీలో మంటలు వ్యాపించాయి. ఈ ఫ్యాక్టరీలో ఆకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాదం జరగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు.అగ్ని ప్రమాదాన్ని అదుపు చేసేందుకు పొన్నేరి, తేవరాయ్, కాండిగై, తిరువళ్లూరు నుంచి నాలుగు ఫైర్ ఇంజిన్లు వచ్చాయి. మొత్తం 30కి పైగా అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.10 కోట్ల విలువైన వస్తువులు బూడిదయ్యాయి. ఇవాళ(శుక్రవారం) సెలవు రోజు కావడంతో ప్రాణనష్టం తప్పిందని పోలీసులు చెబుతున్నారు.ఘటనపై పెద్దపాలయం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# రాహుల్ అజ్ఞానానికి పరాకాష్ట !

విదేశాలకు వెళ్లడం..అక్కడ భారత్ పాలకులపై దుమ్మెత్తి పోయడం, ప్రజాస్వామ్యం అపహాస్యం అవు తోందని గగ్గోలు పెట్టడం కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీకి బాగా అలవాటయిన కార్యక్రమం. విదేశీ గడ్డపై నుంచి దేశంపై దుమ్మెత్తి పోయడం అలవాటు చేసుకున్న నేతగా బహుళ ప్రచారం పొందు తున్నారు. విదేశీయతను పుణికి పుచ్చుకున్న అపరమేధావిగా నిరూపించుకుంటున్నారు. బిజెపిని విమర్శించినప్పుడల్లా ఆర్ఎస్ఎస్ భావజాలం అంటూ విమర్శలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి ఉంటే రాహుల్ ఇలా మాట్లాడరు. ఇకపోతే తమ పాలనలోనే భారతదేశం బాగా పరిఢ విల్లిందని, ఇతరుల అంటే బిజెపి పాలనలో దేశం సర్వనాశనం అవుతోందని, ఆర్ఎస్ఎస్, బిజెపిలు కలిసి దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఆయన చేస్తున్న విమర్శలు అజ్ఞానానికి పరాకాష్టగా చూడాలి. నిజానికి ఈ దేశంలో రాహుల్‌కు ఉన్న అర్హత ఏమిటి. కేవలం రాజీవ్ గాంధీ తనయుడుగానే ఆయనకు స్థానం ఉంది. అంతకు మించిన రాజకీయ ప్రస్థానం ఆయనకు లేదు. వారసత్వ రాజకీయాల్లో పార్టీ అధ్యక్షుడిగా, ఎంపిగా వెలగబెడుతున్న రాహుల్ భారత్ ఔన్నత్యం, గొప్పతనం గురించి తెలియని అజ్ఞానిగా భావించాలి. అధికారం కల్ల అని తెలుసుకోవడంతో ఏదేదో మాట్లాడుతున్నారు. అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు. బంగ్లాదశ్, నేపాల్ లాంటి ఆందోళనలు మనదేశంలోనూ రావాలని కోరుకుంటున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. వసుదైక కుటుంబ, సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తి మన మట్టిలో పుట్టిన అత్యున్నత మానవాతా వాద విలువలకు అద్దంపట్టేవి.. కానీ ఇవేవీ తెలియకుంటా ఏదోఒక చిన్న దేశానికి వెళ్లడం అక్కడ భారత్‌లో పాలన సరిగా లేదని, ఇక్కడ ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టి పోతోందని గొంతు చించుకుంటున్నారు. ఈ దేశంలో ప్రజలు ఎంతో ఉన్నతంగా ఆలోచించి కాంగ్రెస్‌ను ఆదరించారు. అది ఎన్ని దేశద్రోహ పనులు చేసినా వెనకేసు కొచ్చారు. ఎమర్జెన్సీతో భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అలాంటి పార్టీలో ఉంటూ ప్రజా స్వామ్యం గురించి, ఓట్ చోరీ గురించి గొంతు చించుకుంటున్నారు. అంతకు మించి ఆర్ఎస్ఎస్ గురించి అవాకులు చవాకులు పేలుతన్నారు. నిజానికి రాహుల్ భారతీయత కలిగిన నేత అయితే ఆర్ఎస్ఎస్ గరించి తెలుసుకుని ఉండేవారు. ఈదేశం కోసం, దేశ పటిష్టత కోసం, దేశం సర్వతో ముఖోన్నతి కోసం అహరహరం శ్రమిస్తున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్. దాని గురించి తక్కువ మాట్లాడే వారు చరిత్ర హీనులు కాకతప్పదు. హిందూ సంస్కృతి నశిస్తే హిందూ సమాజమే ఉండదు. ప్రపంచానికి నాగరిక తను నేర్పిన దేశం కేవలం హిందూమతం, భారతదేశం మాత్రమే. ఎన్నోదాడులను, మత దురాచారా లను, మతమార్పిడులను తట్టుకుని కూడా భారత్ ఇవాళ ప్రపంచానికి వెలుగుదివిటీగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్ శతవసంతాల వేళ విదేశీ గడ్డపై నుంచి ఆర్ఎస్ఎస్ గురించి చేసిన ప్రేలాపనలు ఎంతమాత్రం సహించ రానివి. ఎన్నో దాడులు, బలిదానాలు, మతమార్పిళ్ల నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ప్రతి హిందువు కర్తవ్యం అంటూ డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ వంద సంవత్సరాల క్రితం స్థాపించిన 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' నేడు భారతదేశ చరిత్రను పునర్లిఖించే క్రమంలో ఉన్నది. 1925 విజయదశమి రోజున నాగపూర్‌లో హెడ్గేవార్ స్థాపించిన ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానమై దేశ ఐక్యతకు, ప్రపంచ శాంతికి పాటుపడుతోంది. 'నమస్తే సదా వత్సలే మాతృ భూమే' ఇది ఆ సంఘ్ ప్రాణగీతం. తల్లి భరతమాతను ఈ ప్రపంచానికే విశ్వగురువుగా నిలబెట్టాలన్నది ఆరెస్సెస్ ఏకైక లక్ష్యం. అందుకోసం ప్రతి భారతీయుడినీ, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో పాలు పంచుకునేలా చేయాలన్నదే తపనతో పనిచేస్తున్న ఏకైక సంస్థ అనడంలో ఎలాంటి అనుమానాలు లేవు. స్వాతంత్ర్య పోరాటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాలుపంచుకోలేదనేది చరిత్ర తెలియని దేశ వ్యతిరేకుల ఆరోపణ. స్వాతంత్ర్యం కోసమే దేశ భక్తులను సంఘ్ తయారు చేసింది. హెడ్గేవార్ 1921, 1931లో జైలు నిర్బంధానికి గురయ్యారు.



వార్ధాలో హెడ్గేవార్‌ను కలుసుకున్న గాంధీజీ సంఘ్ క్రమశిక్షణను ప్రశంసించిన విషయం తెలుసుకుంటే మంచింది. దేశం పెను ప్రమాదాలు, విపత్తులు ఎదుర్కొన్నప్పుడు స్వయం సేవకులు తమ ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ప్రజలకు సేవలందిస్తోంది. పాక్, చైనాలతో భారత్ యుద్ధం చేసిన సమయంలో భారత సైన్యానికి అండగా నిలబడ్డ సంస్థ కూడా ఆర్ఎస్ఎస్ అని రాహుల్ తెలుసుకుంటే మంచిది. దేశ విభజన, పంజాబ్, బెంగాల్ ప్రాంతాల్లోని హింస, దోపిడీ, అత్యాచారాలను నిలువరించడం, వలస వచ్చిన శరణార్థు లకు శిబిరాల ఏర్పాటు, కరువు సమయం లో నిత్యావసర వస్తువులను అందించడం వంటి చర్యల ద్వారా సంఘ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. 1977 నాటి దివిసీమ ఉప్పెనకు బలైన 20వేల మంది మృతదేహాల ను, పశువుల కళేబరాలనూ ఖననం చేసిన ఘనత సంఘ కరసేవకులదే. 1975 నాటి ఎమర్జెన్సీ సమయం లో జైలుకు వెళ్లిన వారిలో అనేకులు స్వయం సేవకులు ఉన్నారు. అవివేకంతో కూడిన అభ్యాసం కంటే జ్ఞానం మేలు. జ్ఞానం కంటే ధ్యానం ఉత్తమం. ధ్యానం కంటే కర్మఫల త్యాగం మంచిది. ఆ త్యాగం వల్ల మనశ్శాంతి కలుగుతుంది.' అని భగవద్గీత శ్లోకం భావం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆశయాలతో కూడిన అనేక సంస్థలు ఉన్నాయి. అయితే వందేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ త్యాగాలకు సాటిరాగల మరో సంస్థ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఆయా సంస్థలకు స్వలాభాపేక్ష ఉంది. కానీ ఆర్ఎస్ఎస్‌కు మాత్రం దేశ హితమే స్వార్థంగా ఉంది. వేల సంవత్సరాల భారతీయ సామాజిక విలువలే ఆలంబనగా, సామాజిక జీవనంలో ఏర్పడిన లోటుపాట్లను అధిగమిస్తూ, జీవన విధానంలో దృఢత్వం, సమాజం కోసం అంకితమైన వ్యక్తిత్వం తో ఓ విలక్షణమైన కార్యదీక్ష కలిగిన క్రమశిక్షణాయుత సమూహం ఆరెస్సెస్ సొంతం. అందుకే, కాలగమ నంలో అవరోధాలను, అణచివేతలను అధిగమిస్తూ... ప్రతికూల పరిస్థితుల్లో సైతం తన ప్రాబల్యాన్ని విస్తరిస్తూ, భారతీయ సంస్కృతిలోని సనాతన మూలాల నుంచి జాతీయవాద భావనతో ఆవిర్భవించి, మానవతా వాదాన్ని ఆవిష్కరిస్తోంది. దేశభక్తి అంటే జెండా ఎగరేయడం, దేశభక్తి గీతాలు పాడడం, ఐక్యత ప్రతిజ్ఞ చేయడం కాదని, ఈ స్ఫూర్తి మన ప్రవర్తనలో ప్రతిబింబించి, సమాజంలో పరివర్తనకు బీజాలు వేయాలన్నది ఆరెస్సెస్ లక్ష్యం. సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో అరమరికలు లేకుండా కలిసి పనిచేసే అలవాట్లను ఆర్ఎసెస్ నేతలు ప్రేరేపించారు. ఈ స్ఫూర్తి కారణంగానే వందలాది సంఘ్ ప్రేరేపిత సంస్థలు భారతదేశ మంతటా పనిచేస్తున్నా ఎక్కడా అవినీతి, బంధుప్రీతి ఆరోపణలు చెలరేగడం కనిపించదు. పైగా, వాటి పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపిస్తుంది. కులం, వర్గం, మతం, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు సమైక్యంగా ఉండాలని మాటలు చెప్పడం కాకుండా, ఆచరణలో ఆ విధంగా జీవించే వాతావరణం ఏర్పాటు చేయడంలో ఆరెస్సెస్‌ను మించిన మరో సంస్థ లేదని చెప్పవచ్చు. అందుకే రాజకీయాల పరిధిని మించి చూడలేని రాహుల్ లాంటి వారికి ఆరెస్సెస్ కార్యపద్ధతి అర్థం కాదు. దేశ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తేనే ఈ సంస్థ సిద్ధాంతం అవగతమవుతుంది. ఆవిర్భావం నుంచి రాజకీయ అధి కారం కోసం కాకుండా 'వ్యక్తి నిర్మాణం' కేంద్రంగా, ప్రజలందరి శ్రేయస్సు కోసం ఆరెస్సెస్ పనిచేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమ యంలో ప్రజలకు సహాయం చేయడానికి, సహాయ కార్యక్రమా లను నిర్వహించడానికి, పేద పిల్లలకు విద్య, వైద్య సదుపాయాలు అందించడానికి, వృద్ధులకు సేవ చేయడానికి స్వయం సేవక్‌లు అందించే సేవలలో వివక్ష మచ్చుకైనా కనిపించదు. ఇంతటి ఉదాత్త ఆశయంతో పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ పట్ల ఏహ్య భావంతో రాహుల్ నోరు పారేసుకుంటున్నారు. బిజెపితో కలిసి అని నిందిస్తున్నారు. ఇలాంటి నిందలతో అధికారంలోకి రావాలనుకో వడం కాంగ్రెస్‌కు అసాధ్యం అని తెలుసుకోవాలి.

# దేశ ఔన్నత్యం నిలబెడుతున్న మోడీ

**విదేశాల్లో భారత్ పరువు తీస్తున్న రాహుల్**


**రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి ఎంపి కంగనా**

**న్యూఢిల్లీ,అక్టోబర్2:** ప్రజాస్వామ్యంపై జరుగుతోన్న దాడి భారత్‌కు పొంచిఉన్న ముప్పు అని కొలంబియా పర్యటనలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ ఘాటుగా స్పందించింది. ఇతర దేశాల్లో భారత్‌ను అవమానించడమే రాహుల్ పనని..దేశ ప్రజలను నిజాయితీ లేనివారిగా ఆయన చిత్రీకరిస్తున్నారని బాలీవుడ్ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడూ భారత్‌ను విమర్శించే కాంగ్రెస్ నేతను చూసి.. దేశ ప్రజలు అవమానకరంగా భావిస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీ విదేశాల్లో దేశ ఖ్యాతిని పెంచుతుంటే..దానిని ఎలా తగ్గించాలా అని రాహుల్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇటువంట పనులు చేయడం వల్ల ప్రజలకు వారిపై ఉన్న నమ్మకం పోయిందన్నారు. భాజపా నేత ప్రదీప్ భండారీ సైతం రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. భారతదేశాన్ని, దాని పురోగతిని ద్వేషించే వ్యక్తి మాత్రమే విదేశాలకు వెళ్లి దేశాన్ని అవమానిస్తాడని అన్నారు. ఇదే మనస్తత్వంతో గత 70 ఏళ్లుగా కాంగ్రెస్ పాలకులు దేశ అభివృద్ధిని అడ్డుకున్నారని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం చూసి..అసూయతో రాహుల్ ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎప్పటికీ భారత్‌ను వ్యతిరేకించే నేతగానే




మిగిలిపోతారన్నారు. ప్రస్తుతం కొలంబియా పర్యటనలో ఉన్న రాహుల్ ఈఐఏ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

# అష్టపదుల ఐరాస



'మానవాళి చరిత్రలో మున్నెన్నడు లేని రీతిలో మనం ఒక ఉమ్మడి భవితవ్యం ముంగిట ఉన్నాం. మనం కలిసికట్టుగా ఉంటేనే దాన్ని శ్రేయోదాయకంగా చేసుకోగలుగుతాం. ఇందుకు తోడ్పడేందుకే మనకు ఐక్యరాజ్యసమితి ఉన్నది' అని కోఫీ అన్నన్ పాతిక సంవత్సరాల క్రితం ఉద్ఘాటించారు. ఐరాస 80వ వార్షికోత్సవాన్ని జరుపుకోనున్న తరుణంలో ఆ ప్రపంచ సంస్థ ఏడవ ప్రధాన కార్యదర్శి మాటలు విశేష ప్రాసంగికత సంతరించుకున్నాయి. అతి భీకరమైన, అత్యంత వినాశనకరమైన ద్వితీయ ప్రపంచ యుద్ధం (1939%-%45)తో కుదేలయిపోయిన దేశాలు శాంతి, శ్రేయస్సులకై అలమటిస్తున్న సమయంలో అమెరికా నేతృత్వంలో విజ్ఞులు, విద్వత్‌పరులు, రాజనీతిజ్ఞుల దార్శనికతతో ఐక్యరాజ్యసమితి ఉనికిలోకి వచ్చింది. ఎనిమిది దశాబ్దాల ప్రస్థానంలో ప్రపంచ శాంతికి ఇతోధికంగా తోడ్పడడంతో పాటు, యుద్ధ బీభత్సాలు, ప్రాకృతిక విపత్తుల బాధితులకు మానవతాపూర్వక సహాయచర్యలు చేపట్టడంలోను మానవ ఆరోగ్యాన్ని హరించివేస్తున్న అంటువ్యాధులు, ప్రాణాంతక రోగాల నిరోధానికి, పర్యావరణ సమతుల్యత, మానవహక్కుల పరిరక్షణకు, సాంకేతికతల ఆదాన ప్రదానాలకు ఐరాస సార్థకమైన కృషి చేసింది. ప్రత్యేక లక్ష్యాలతో ఏర్పాటైన దాని అనుబంధ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా వందలాది కోట్ల ప్రజలకు ప్రాణరక్షకాలుగా ఉన్నాయి. మానవాళి భవిష్యత్తుకు ఒక ఆశాజ్యోతిగాప్రభవించిన ఈ సంస్థ ఇప్పుడు కాలం పదఘట్టనల కింద నలిగిపోతోంది. 21 వ శతాబ్ది ప్రపంచ పరిస్థితులకు ఐరాస వ్యవస్థ ముఖ్యంగా భద్రతామండలి అనుగుణంగా లేకపోవడం, గాజా, ఉక్రెయిన్ యుద్ధాలు, సంస్థ వ్యవస్థాపక లక్ష్యాలను అగ్రరాజ్యాలు పూర్తిగా ఉపేక్షించడం మొదలైన ధోరణులతో అంతర్జాతీయ వ్యవహారాలలో ఐరాస ప్రభావశీలత, విశ్వసనీయత కోల్పోతోంది. ఐక్యరాజ్యసమితి ఆవిర్భావంలో కీలక పాత్ర వహించి, దశాబ్దాల పాటు దాని ప్రభావశీలతకు ప్రధాన ఆలంబనగా ఉన్న అమెరికాయే ఇప్పుడు ఈ ప్రపంచ సంస్థ మనుగడ ఇక్కట్లకు కారణమవుతోంది. ఇరవవయో శతాబ్దిలో వివిధ దేశాలలో తలయెత్తిన ఉద్యమాలు సమస్త మానవాళి సంక్షేమాన్ని కాంక్షించాయి. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడుగా ఉన్న డోనాల్డ్ ట్రంప్ వైఖరి అందుకు విరుద్ధంగా ఉన్నది. ప్రపంచ శ్రేయస్సుకు దోహదం చేసే దృక్పథాన్ని అమెరికా ఎందుకు అనుసరించాలని ఆయన ప్రశ్నిస్తున్నారు. 2017లో తొలిసారి, 2025లో మలిసారి ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే ఐరాసకు అమెరికా అందించే ఆర్థిక సహాయాన్ని గణనీయంగా తగ్గించివేశారు.

# విహార భూమిలో వలసల రగడ

బిహార్ అంటే విహార భూమి. బుద్ధుడు విహరించిన నేల. రోజూ కిలోమీటర్ల కొద్దీ నడుస్తూ కుల, మతాలకు అతీతంగా మనిషికి గుర్తింపు ఇవ్వాలని బుద్ధుడు అవిశ్రాంతంగా బోధించిన జ్ఞానభూమి. మోక్షమైనా, నిర్వాణమైనా వ్యక్తి కృషి ద్వారానే లభిస్తుంది తప్ప గుడ్డి ఆరాధనతోనూ, యజ్ఞయాగాదులతోనూ రాదని బుద్ధుడు చెప్పింది బిహార్‌లోనే. మానవ విహారానికి ఎటువంటి ఆటంకాలు ఉండకూడదని రెండున్నర వేల ఏళ్ల క్రితం బుద్ధుడు చెప్పిన చోటే ఇప్పుడు వలసలు, విహారాలపై రాజకీయాలు చెలరేగుతున్నాయి. రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే బిహార్‌లో వలసల సక్రమాలు.. అక్రమాల చుట్టూనే ప్రచారం కేంద్రీకృతం అవుతోంది. సాక్షాత్తూ ప్రధానమంత్రి, హోంమంత్రి ఈ తరహా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. గతంలో బెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బంగ్లాదేశ్ అక్రమ వలసలను ప్రధాన సమస్యగా చేసుకుని ప్రచారం హోరెత్తింది. ఇప్పుడు బిహార్ వంతు వచ్చింది. వలసలు సక్రమం అయినవైనా, అక్రమం అయినవైనా బిహార్ వాటికి ప్రధాన గమ్యస్థానం కాదు. బిహార్ లోపలికి వచ్చే వారి కంటే పొట్ట చేతపట్టుకుని బయటకి వెళ్లే వారే ఎక్కువ. 1830 నుంచి ఇప్పటివరకూ అదే కొనసాగుతోంది. నితీశ్‌కుమార్ 2005లో బిహార్ ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి అభివృద్ధిపరంగా అద్భుతం జరుగుతోందంటూ ప్రచారం సాగుతున్నప్పటికీ వలసలు పోయే ప్రజల శాతంలో ఆ రాష్ట్రమే అగ్రస్థానంలో ఉంది. ఎక్కడైనా ఉపాధి అవకాశాలు, మంచి జీతాలు ఉన్నచోటకే ప్రజలు వలసలు కడతారు. అవి అంతంత మాత్రం ఉన్నచోటుకు వెళ్లటం సాధ్యంకాదు. బంగ్లా అక్రమ వలసదారులు బిహార్‌ను ముంచెత్తుతున్నారని చెప్పటానికి అంకెలు, ఆధారాల కంటే.. ఒక వర్గం ప్రజల వల్లే సమస్యలన్నీ వస్తున్నాయని చెప్పటంలో రాజకీయ కోణమే కనిపిస్తోంది. ఆ వర్గాన్ని సంతృప్తిపరచే ధోరణితో రాజకీయాలు భ్రష్టుపట్టిపోతున్నాయని ఆరోపించటమూ కష్టం కాదు. కానీ అందుకు హేతుబద్ధమైన సమాచారాన్ని ఇవ్వటమే కష్టం! వలసల గురించి ప్రధానంగా మనకు లభ్యమయ్యే సమాచారం పదేళ్లకొకసారి జరిగే జనాభా లెక్కల వల్లే వస్తుంది. వీటికి తోడు జాతీయ నమూనా సర్వే సంస్థ (నేషనల్ శాంపుల్ సర్వే ఆర్గనైజేషన్%-% ఎన్ఎస్ఎస్ఓ) అందించే గణాంకాల వల్ల కూడా వలసల సమాచారం దొరుకుతుంది. ఈ రెండు మూలాల





నుంచి వచ్చే సమాచారంలో చాలా పరిమితులు ఉన్నాయని బిహార్ వలసలపై పరిశోధించిన అమ్రితాదత్తా (హైదరాబాద్%-%ఐఐటీ) ఆధారాలతో వివరించారు. 2001 జనాభా లెక్కల ప్రకారం 79 లక్షల మంది పనుల కోసం బిహార్ నుంచి వెలుపలకు వెళ్లారు. 2011 నాటికి ఆ సంఖ్య కొంత తగ్గి 74.5 లక్షలకు చేరుకుంది. ఇలా తగ్గటానికి 2008లో ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన ఆర్థిక సంక్షోభమే ప్రధాన కారణం. అసంఘటిత రంగంపై దీని ప్రభావం అధికంగా పడింది. కార్మికుల్లో అసంఘటిత రంగంలో ఉన్న వారే (85%-%90%) ఎక్కువ. బిహార్ వలస కార్మికులు అధికంగా ఉపాధి పొందేది ఈ రంగంలోనే. ఆనాటి ఆర్థిక సంక్షోభాన్ని అర్థం చేసుకోవాలంటే మన జీడీపీని పరిశీలిస్తే సరిపోతుంది. 2007%-%08లో మన జాతీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) 9.3 శాతం ఉంటే ఆర్థిక సంక్షోభం వల్ల అది 6.7 శాతానికి పడిపోయింది. రెండున్నర శాతం జీడీపీ తగ్గిపోవటం మామూలు విషయం కాదు. ఒడిదుడుకులు ఎన్ని ఉన్నా బిహార్‌కు వలసలు కీలకంగా మారిపోయాయి. గ్రామీణ బిహార్‌లో ప్రతి అయిదుగురిలో ఒకరు వలస కార్మికుడిగా పనిచేసే వారే కనపడతారు. కొన్ని గ్రామాల్లో చేసిన సర్వేల్లో వలస కార్మికులు ఉన్న కుటుంబాలు 64.9 శాతం ఉన్నట్లు లెక్కలు తేలాయి. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ప్రజలు వస్తున్నారు. దీన్ని కాదనలేం. సుదీర్ఘ సరిహద్దు ఉండటంతో పాటు వందల ఏళ్ల పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధ, బాంధవ్యాలు వలసలను ప్రభావితం చేస్తున్నాయి. అక్రమంగా వలసలు వచ్చిన వాళ్లు ఎంతమంది అనటానికి ప్రభుత్వం దగ్గర లెక్కలు పక్కాగా లేవు. బిహార్‌కు సంబంధించి అదింకా నిజం. బిహార్‌లోని ఉద్యోగాలు, వనరులను బంగ్లా ముస్లింలు కొల్లగొడుతున్నారనటానికి అక్కడి ఆర్థిక పరిస్థితులు సహకరించవు.

# ఎండాకాలంలో వేడిని తగ్గించి షుగర్, బీపిలను కంట్రోల్ చేసే పెసలు, ఎలా తినాలంటే

ఎండాకాలం వచ్చిందంటే చాలు పెసరపప్పు, పెసరపప్పు చారు, పెసరెట్టు ఇలా చాలా రకాలుగా పెసలని వాడతారు. దీనికి కారణం వీటిలోని గుణాల కారణంగా వీటిని తినడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. వీటిని మనం తినడం వల్ల ఎండాకాలంలో వచ్చే వేడిని తగ్గించుకోవచ్చు. దీనికోసం పెసలని ఎలా అయినా తినొచ్చు. అయితే, ముఖ్యంగా వీటిని ఉడికించి తింటే మరికొన్ని అద్భుత లాభాలు న్నాయి. పెసలని ప్లాంట్ బేస్డ్ ప్రోటీని చెప్పొచ్చు. ఇందులో ఎన్నో అమైనో యాసిడ్స్ ఉంటాయి. వీటిలోని ప్రోటీన్స్, విటమిన్స్ ఎ, సిలు, బాడీలో ఇమ్యూనిటీని పెంచుతాయి. అంతేకాకుండా ఇందులో ఐరన్, వీటితో పాటు జింక్ కూడా ఉంటుంది. ఇన్ని లాభాలున్న ఈ పెసలని ఉడికించి ఉదయాన్నే తింటే చాలా లాభాలు ఉంటాయి.



**హైబీపి తగ్గేందుకు**

హైపీబి ఉన్నవారికి పెసలు చాలా మంచివి. రెగ్యులర్‌గా పెసలని ఏదో రకంగా తీసుకుంటే బ్లడ్ ప్రెజర్ కంట్రోల్‌లో ఉంటుంది. ఇందులోని విటమిన్స్ హార్మోన్స్‌ని ప్రేరేపిస్తాయి. దీంతో ఎదిగే పిల్లలకి ఇది మంచి ఆహారమని చెప్పొచ్చు. ఆరోగ్యానికే కాదండి అందానికి కూడా చాలా బాగా పనిచేస్తాయి. పెసల్ని రెగ్యులర్‌గా తింటే యవ్వనంగా కనిపిస్తారు. ఇందులోని కాపర్ చర్మంపై ముడతల్ని తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్‌ని నుంచి స్కిన్ డ్యామేజ్ కాకుండా హెల్ప్ చేస్తాయి. అదే విధంగా, కొల్లాజెన్ ప్రొడక్షన్‌ని త్గిస్తాయి.

**రక్తప్రసరణజి**

పెసలలో ఎక్కువగా ఐరన్ ఉంటుంది. వీటిని తినడం వల్ల రక్తం పెరిగి రక్త సరఫరా సరిగా ఉంటుంది. అంతేకాకుండా ఇందులోని ఐరన్ శరీరంలోని అవయవాలకి ఆక్సీజన్‌ని సమృద్ధిగా అందిస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా పెసలని డైట్‌లో యాడ్ చేసుకోవడం మంచిది.

**షుగర్ కంట్రోల్ అయ్యేందుకు**

పెసలలో తక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల బాడీ ఇన్సులిన్‌ని తగ్గిస్తుంది. అదే విధంగా బ్లడ్ గ్లూకోజ్, ఫ్యాట్ లెవల్స్‌ని కూడా తగ్గిస్తుంది. ఈ కారణం వల్లే బరువు కూడా ఈజీగా తగ్గుతారు. షుగర్ వంటి సమస్యలతో బాధపడేవారు రెగ్యులర్‌గా పెసలని వారి డైట్‌లో యాడ్ చేసుకోండి.

**జీర్ణ వ్యవస్థకి**

పెసలలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. జీర్ణ వ్యవస్థ హెల్దీగా మారుతుంది. మలబద్ధకంగా, అజీర్ణం, బ్లోటింగ్ వంటిసమస్యలన్నీ తగ్గుతాయి. దీనికోసం రెగ్యులర్‌గా పెసలని తీసుకోవాలి. అంతేకాకుండా, పెసలని తినడం వల్ల బ్రెయిన్ హెల్దీగా మారుతుంది. న్యూరల్ హెల్త్ మెరుగ్గా మారుతుంది.

**మజిల్స్ పెరిగేందుకు**

జిమ్ చేసేవారు మజిల్స్ పెరగాలని చాలా కసరత్తులు చేస్తారు. రకరకాల ఫుడ్స్ తీసుకుంటారు. ఎన్నెన్నో ఎక్సర్‌సైజెస్ చేస్తారు. ప్రోటీన్ షేక్స్ వంటివి తీసుకుంటారు. వాటి బదులు పెసలని హ్యాపీగా తీసుకోవచ్చు. దీని వల్ల కూడా మజిల్స్ పెరుగుతాయి. జిమ్ చేసేవారు మాత్రమే కాదు, మజిల్స్, మజిల్ పవర్ పెంచుకోవాలనులుకునేవారు ఈ పెసలని రెగ్యులర్‌గా వారి డైట్‌లో చేర్చుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయి. దీంతో పాటు ఇందులో కాల్షియం ఉంటుంది. దీంతో ఎముకలు కూడా బలంగా మారతాయి.

**ఎలా తినాలంటే**

ఉదయాన్నే హెల్దీ బ్రేక్‌ఫాస్ట్ తినడం చాలా మంచిది. వీటిని తినడం వల్ల మనకి ఎన్నో పోషకాలు అందుతాయి. పెసలని మనం మొలకల్లా చేసి తినొచ్చు. లేదా మనం ఉడికించి తినొచ్చు. దీని వల్ల మంచి ప్రోటీన్, ఫైబర్ బాడీకి అందుతుంది. రోజంతా యాక్టివ్‌గా తింటారు. పైగా, ప్రోటీన్, ఫైబర్ బాడీకి అందాల్సిన పోషకాలు. దీని వల్ల చాలానే లాభాలు ఉంటా యి. అయితే, మనం పచ్చి మొలకల బదులు వీటిని ఉడికించి తింటే ఫుడ్ పాయిజ నింగ్ వంటి సమస్యలు అయ్యే అవకాశం తక్కు వగా ఉంటుంది. వీటిని చక్కగా మనం రోజూ డైట్‌లో యాడ్ చేసుకోవచ్చు. పెసరపప్పు చారు, పెసరపప్పు పులగం, పెసరపప్పు హల్వా, పెస రపప్పు పొంగల్ అబ్బో ఇలా చాలా రకాలుగా చేయొచ్చు.

# రోజూ మీరు చేసే ఈ తప్పులే మీకు త్వరగా వృద్ధాప్యం వచ్చేలా చేస్తాయని మీకు తెలుసా..?

రోజూ మీరు చేసే ఈ తప్పులే మీకు త్వరగా వృద్ధాప్యం వచ్చేలా చేస్తాయని మీకు తెలుసా..? వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. ముఖంపై ఎక్కువగా ముడతలు వస్తుంటాయి. దీంతో చాలా మంది హైరానా పడుతుంటారు. త్వరగా వయస్సు వచ్చేసిందని ఫీలవుతుంటారు. వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. ముఖంపై ఎక్కువగా ముడతలు వస్తుంటాయి. దీంతో చాలా మంది హైరానా పడుతుంటారు. త్వరగా వయస్సు వచ్చేసిందని ఫీలవుతుంటారు. 50 ఏళ్లు నిండితే చర్మం ముడతలు పడితే ఫర్వాలేదు. కానీ కొందరికి చిన్న వయస్సులోనే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. అయితే నిజానికి మనం రోజూ పాటించే జీవనశైలి, తీసుకునే ఆహారాలే మనకు ఇలాంటి సమస్యలను తెచ్చి పెడతాయి. ముఖ్యంగా మనం రోజూ చేసే కొన్ని రకాల పనుల వల్లే మనకు త్వరగా వృద్ధాప్య ఛాయలు వస్తాయి. అయితే ఎందుకు ఇలా జరుగుందో తెలుసుకుంటే ముందుగానే సమస్యను నివారించవచ్చు. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా చూసుకోవచ్చు.

**ఒత్తిడి..**

ప్రస్తుతం చాలా మంది నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. మనకు వస్తున్న అనేక ఆరోగ్య సమస్యలకు మూల కారణం ఒత్తిడే అని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఒత్తిడి అధికంగా ఉంటే శరీరంలో కార్టిసోల్



అనే హార్మోన్ లెవల్స్ పెరిగిపోతాయి. ఇది మన ఆరోగ్యంపై నెగెటివ్‌గా ప్రభావం చూపే హార్మోన్. దీంతో వృద్ధాప్య ఛాయలు త్వరగా వస్తాయి. కనుక ఒత్తిడి లేని జీవితం గడపాలి. అందుకు గాను యోగా, మెడిటేషన్ చేయాలి. రోజూ పచ్చని ప్రకృతిలో కాసేపు గడపాలి. మీకు ఇష్టమైన సంగీతం కాసేపు వినాలి. పుస్తక పఠనం చేయవచ్చు. ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే సరదాగా వారితో కాసేపు ఆడుకోండి. మీ ఒత్తిడి మొత్తం మటుమాయం అవుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా చేయవచ్చు.

**నెగెటివ్ ఆలోచనలు..**

కొందరికి ఎల్లప్పుడూ నెగెటివ్ ఆలోచనలే అధికంగా వస్తుంటాయి. రోజూ అన్ని విషయాల్లోనూ నెగెటివ్ ఆలోచనలే చేస్తుంటారు. ఏ పని చేసినా అందులో పాజిటివ్ కోణాన్ని వెదకరు. నెగెటివ్ ఆలోచననే చేస్తారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. తీవ్ర ప్రభావం చూపిస్తుంది. మీరు ఏ పని చేస్తున్నా రిజల్ట్ పాజిటివ్‌గానే వస్తుందని ఫిక్స్ అవ్వాలి. పాజిటివ్ దృక్పథంతోనే ఉండాలి. దీంతో ఆరోగ్యం మెరుగు పడుతుంది. మీరు ఎంత ఎక్కువ నెగెటివ్ ఆలోచనలు చేస్తే మీకు అంత త్వరగా వృద్ధాప్య చాయలు వస్తాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎల్లప్పుడూ పాజిటివ్ ఆలోచనలే చేయాలి. అలాగే రోజూ కనీసం 7 నుంచి 8 గంటలు నిద్రపోయేలా ప్లాన్ చేసుకోవాలి. నిద్ర సరిగ్గా లేకపోయినా కూడా త్వరగా వృద్ధాప్య ఛాయలు వస్తాయి. రాత్రి పూట పాలలో తేనె కలిపి తాగినా లేదా పడుకునే ముందు కాసేపు పుస్తకాలను చదివినా ఫలితం ఉంటుంది. చక్కగా నిద్ర పడుతుంది. సరిగ్గా నిద్రపోతే మీ వయస్సును వెనక్కి మళ్లించవచ్చు.

**ఆహారం, ఇతర అంశాలు..**

రోజంతా ఎండలో తిరిగినా కూడా చర్మానికి మంచిది కాదు. రోజుకు కనీసం 20 నిమిషాలు విటమిన్ డి కోసం సూర్యరశ్మిలో ఉండవచ్చు. కానీ అంతకు మించి ఎండలో తిరగరాదు. దీని వల్ల చర్మం త్వరగా ముడతలు పడుతుంది. వృద్ధాప్య ఛాయలు వచ్చేస్తాయి. అలాగే ధూమ పానం మానేయాలి. ఇది కూడా త్వరగా వృద్ధా ప్యం వచ్చేలా చేస్తుంది. జంక్ ఫుడ్, నూనె పదార్థాలు కొవ్వు ఆహారం అతిగా తింటున్నా కూడా త్వరగా వృద్ధాప్య చాయలు వస్తాయి. ఇవి చర్మాన్ని త్వరగా నాశనం చేస్తాయి. దీంతో త్వరగా వృద్ధాప్య ఛాయలు కనిపిస్తాయి. కాబట్టి ఈ ఆహారాలను మానేయాలి. అలాగే మద్యం సేవించ కూడదు. రోజుకు తగినన్ని నీళ్లను కూడా తాగా లి. ఈ విధమైన సూచనలు పాటిస్తే మీ చర్మం పై వచ్చే ముడతలను పోగొట్టవచ్చు. మీ వయస్సును వెనక్కి మళ్లించి యవ్వనంగా కనిపించవచ్చు. వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకోవచ్చు.

# బాడీలోని యూరిక్ యాసిడ్ లెవల్స్ తగ్గేందుకు ఏం తినాలి, ఏం తినకూడదు, లిస్ట్ ఇదే

ఏ సమస్య అయినా మనం తీసుకునే ఫుడ్‌తోనే పెరుగుతుంది. తగ్గుతుంది. అందుకే, సమస్యని తగ్గించేందుకు సరైన ఫుడ్స్ తీసుకోవాలి. అలానే యూరిక్ యాసిడ్ కూడా. మనం సాధారణంగా తీసుకునే ఆహారంలోని ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నమై యూరిక్ యాసిడ్‌గా ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన యూరిక్ యాసిడ్ ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటికి వెళ్లిపోతుందని, కానీ, కొన్నిసార్లు యూరిక్ యాసిడ్ ఎక్కువగా విడుదలై మూత్రం ద్వారా వెళ్లనప్పుడే సమస్య వస్తుంది. బయటికి వెళ్లని యూరిక్ యాసిడ్ రక్తంలోకి వెళ్తుంది. ఇలా రక్తంలోకి చేరిన యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోయి హైపర్ యూరిసిమియాకి దారి తీస్తుంది. అధిక బరువు ఉన్నవారికి ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. బాడీలో యూరిక్ యాసిడ్ పెరగడం అంత మంచిది కాదు. అందుకే, దీనిని తగ్గించుకోవాలి. దీనికోసం ఏం తినాలి, ఏం తినకూడదో తెలుసుకోండి.




**యూరిక్ యాసిడ్ పెరిగితే**

బాడీలో యూరిక్ యాసిడ్ పెరిగితే అది కిడ్నీల పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తుంది. దీంతో మూత్ర విసర్జనలో సమస్యలు ఏర్పడి హైబీపి, కీళ్ల నొప్పులు, వాపు వంటి సమస్యలు వస్తాయి. ఈ సమస్య పెరిగి నడవడానికి కూడా కొన్నిసార్లు ఇబ్బందులు వస్తాయి. రక్తంలో యూరిక్ ఆమ్లం పెరిగితే హైపర్ యూరిసిమియాగా మారుతుంది. దీంతో మన కాలి బొటనవేలు దగ్గర యూరిక్ యాసిడ్స్ పేరుకుపోయి కాలి వేలు వస్తుంది. దీనినే గౌట్ అంటారు. ఇది ముదరితే గౌట్ ఆర్థరైటిస్‌గా మారుతుంది. దీంతో ఆ ప్రాంతంలో నొప్పి ఎక్కువగా ఉంటుంది. అందుకే, ప్యూరిన్ ఎక్కువగా ఉండే ఫుడ్స్‌ని తగ్గించాలి. ఇవే కాకుండా, గౌట్‌ని తగ్గించే ఆహార పదార్థాలు కొన్ని ఆహారాల్లో ఉంటాయి. అలానే సమస్యని పెంచే ఫుడ్స్ కూడా ఉంటాయి. వీటి గురించి సమస్య ఉన్నవారు తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్నప్పుడు తీసుకోకూడని ఫుడ్స్**

రెడ్ మీట్,సీ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్స్, బఠానీలుజి, బచ్చలికూరజి, పల్లీలుజి, ఎండుద్రాక్ష, కూల్ డ్రింక్స్, ఆల్కహాల్, షుగర్ ఫుడ్స్, బేవరేజెసజి.

**యూరిక్ యాసిడ్ ఉన్నప్పుడు ఏం తినాలి**

విటమిన్ సి ఫుడ్స్, సీజనల్ ఫ్రూట్స్,పాలకూరజి పాలు, డెయిరీ ప్రోడక్ట్స్ అన్ని రకాల బెర్రీస్ రేగిపండ్లు, నేరేడు పండ్లు, చెర్రీస్‌జి

**ఒమేగా ఫ్యాటీ యాసిడ్ ఎక్కువగా ఉన్న ఫుడ్**

**మీల్ మేకర్, సోయా ప్రోడక్ట్స్**

గ్రీన్ టీ, బార్లీ నీరు, ఎక్కువగా నీరు, కాఫీజి బ్లాక్ కాఫీ

**తగ్గేందుకు ఏం చేయాలి**


హెల్దీ వెయిట్ ఉండేలా చూసుకోండి. మంచి డైట్ ఫాలో అవ్వండి. ప్యూరిన్ ఫుడ్స్ తీసుకోవద్దుహెల్దీ ఫుడ్స్ కూడా మితంగానే తీసుకోవాలి.

**బరువు తగ్గడం**

బరువు ఎక్కువగా ఉంటే గౌట్ ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి, బరువు తగ్గండి. కేలరీలని తగ్గించండి. బరువు తగ్గితే యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో కీళ్లపై కూడా ఒత్తిడి తగ్గుతుంది. నీరు ఎక్కువగా తాగాలి. ఎంత హైడ్రేట్‌గా ఉంటే అంత మంచిది. ప్రోటీన్ ఫుడ్స్ తీసుకోవాలి. లోఫ్యాట్ మిల్క్, పప్పుల వంటివి ఎక్కువగా తీసుకోవాలి.

# బ్లాక్ సీడ్స్ అందించే ఆరోగ్య ప్రయోజనాల గురించి మీకు తెలుసా..? తెలిస్తే ఇప్పుడే తీసుకుంటారు..!

మీకందరికీ కాలోంజీ విత్తనాల గురించి తెలిసే ఉంటుంది. వీటినే ఆంగ్లంలో బ్లాక్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. వీటిని చాలా మంది సహజంగానే ఉపయోగించరు. అందువల్ల ఈ విత్తనాల గురించి చాలా మందికి తెలియదు. మీకందరికీ కాలోంజీ విత్తనాల గురించి తెలిసే ఉంటుంది. వీటినే ఆంగ్లంలో బ్లాక్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. వీటిని చాలా మంది సహజంగానే ఉపయోగించరు. అందువల్ల ఈ విత్తనాల గురించి చాలా మందికి తెలియదు. ఈ విత్తనాలను ఆయుర్వేదంలో ఎంతో పురాతన కాలం నుంచే ఔషధాలుగా ఉపయోగిస్తున్నారు. ఈ విత్తనాల నుంచి నూనెను తీస్తారు. కాలోంజీ విత్తనాలను రోజూ నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా ఈ విత్తనాలను పొడిగా చేసి మనం తినే ఆహారాలపై చల్లి తీసుకోవచ్చు. ఈ క్రమంలో బ్లాక్ సీడ్స్ వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతా యని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బ్లాక్ సీడ్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలని వారు సూచిస్తున్నారు.



**శిరోజాలు, చర్మ సంరక్షణకు..**

బ్లాక్ సీడ్స్ లో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ విత్తనాల్లో విటమిన్లు ఎ, బి12, నియాసిన్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. జుట్టు రాలే సమస్య ఉన్నవారు బ్లాక్ సీడ్స్‌ను వాడుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ విత్తనాలను పొడిగా చేసి నేరుగా జుట్టుకు లేదా చర్మానికి అప్లై చేయవచ్చు. దీని వల్ల శిరోజాలు, చర్మం సంరక్షించబడతాయి. జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి.

**ఒత్తిడి, ఆందోళనకు..**

బ్లాక్ సీడ్స్‌లో అనేక రకాల సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మన మూడ్‌ను మారుస్తాయి. మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. తీవ్రమైన ఒత్తిడితో సతమతం అవుతున్న వారు బ్లాక్ సీడ్స్‌ను వాడితే ఫలితం ఉంటుంది. రాత్రి పూట నిద్ర కూడా చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి బ్లాక్ సీడ్స్ ఎంతో మేలు చేస్తాయి. ఈ విత్తనాలను తీసుకోవడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**శ్వాసకోశ సమస్యలకు..**

బ్లాక్ సీడ్స్‌ను తీసుకోవడం వల్ల శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా అలర్జీలు, ఆస్తమా వంటివి ఉన్నవారికి మేలు జరుగుతుంది. బ్లాక్ సీడ్స్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శ్వాసకోశ వ్యవస్థను ప్రశాంత పరుస్తాయి. దీంతో శ్వాస సరిగ్గా లభిస్తుంది. దగ్గు, జలుబు నుంచి సైతం ఉపశమనం పొందవచ్చు. బ్లాక్ సీడ్స్ లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. బ్లాక్ సీడ్స్‌లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు మెటబాలిక్ సిండ్రోమ్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు వంటి సమస్యలను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి.

# పింక్ కలర్ జామ పండ్లు మీకు కనిపించాయా.. అయితే విడిచిపెట్టకుండా తినండి.. ఎందుకంటే..?

జామ పండ్లు ప్రస్తుతం మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తున్నాయి. జామ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటిల్లో రెండు రకాల పండ్లు ఉంటాయనే విషయం తెలిసిందే. జామ పండ్లు ప్రస్తుతం మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తున్నాయి. జామ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటిల్లో రెండు రకాల పండ్లు ఉంటాయనే విషయం తెలిసిందే. తెలుపు రంగు పండ్లను మనం ఎక్కువగా చూస్తుంటాం. అలాగే పింక్ రంగులో ఉండే జామ పండ్లు కూడా మనకు దర్శనమిస్తుంటాయి. అయితే పింక్ కలర్ జామ పండ్లను సూపర్ ఫుడ్‌గా పిలుస్తారు. ఎందుకంటే ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పింక్ కలర్ జామ పండ్లలో బీటా కెరోటిన్, యాంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందుకనే అవి పింక్ రంగులో ఉంటాయి. ఈ క్రమంలోనే పింక్ రంగు జామ పండ్లను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**గుండె ఆరోగ్యానికి..**

పింక్ కలర్ జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే ఈ పండ్లలో పొటాషియం, పెక్టిన్ కూడా ఎక్కువగానే ఉంటాయి. 100 గ్రాముల పింక్ కలర్ జామ పండ్లను తింటే 20 శాతం ఫైబర్ లభిస్తుంది. అలాగే విటమిన్లు ఎ, బి1 (థయామిన్), బి2 (రైబో ఫ్లేవిన్), బి3 (నియాసిన్), విటమిన్ ఇ కూడా ఈ పండ్లను తినడం వల్ల మనకు లభిస్తాయి. కనుక పింక్ కలర్ జామ పండ్లను పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. పింక్ కలర్ జామ పండ్లలో ఫైబర్, పెక్టిన్ అధికంగా ఉండడం వల్ల ఈ పండ్లను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

పింక్ కలర్ జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది కనుక ఈ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. 100 గ్రాముల జామ పండ్లను తింటే 228 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా చేస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. మనల్ని రోగాల బారి నుంచి రక్షిస్తుంది. పింక్ కలర్ జామ పండ్లలో బీటా కెరోటీన్, యాంథో సయనిన్స్, లైకోపీన్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. దీంతో శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. వీటి వల్ల చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా అడ్డుకోవచ్చు. దీంతో చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా కనిపిస్తుంది. యవ్వనంగా మారుతారు.



**అధిక బరువు తగ్గేందుకు..**

పింక్ కలర్ జామ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అలాగే ఈ పండ్లలో ఫైబర్, నీరు ఎక్కువగా ఉంటాయి. కనుక ఈ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆహారాన్ని తక్కువగా తీసుకుంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు పింక్ కలర్ జామ పండ్లను కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే ఈ పండ్లను తింటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఈ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది కనుక రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ లో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా పింక్ కలర్ జామ పండ్లతో మనం అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఇవి మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా తినండి.

# శత్రువులను ఓడించేందుకు చాణక్యుడు ఏం చెప్పాడో తెలుసా..?

జీవితంలో విజయానికి స్నేహితులే కాదు, శత్రువులు కూడా అవసరమేనని చాణక్యుడు చెబుతాడు. మన ఎదుగుదలకు, బలంగా మారేందుకు శత్రువుల వ్యూహాలు కూడా ఒక మార్గం చూపుతాయి. శత్రువులను ఎలా గుర్తించాలి..? వారిని ఎలా ఎదుర్కోవాలి..? ఈ విషయాల్లో చాణక్యుడి నిబంధనలను అనుసరించడం వల్ల విజయం సాధించవచ్చు. చాణక్యుడి నిబంధనల ప్రకారం జీవితంలో ముందుకు సాగేందుకు స్నేహితులు ఎంత ముఖ్యమో శత్రువులు కూడా అంతే అవసరం. ఎందుకంటే మన శత్రువులే మన విజయానికి కారణమవుతారు. జీవితంలో శత్రువులను ఎదుర్కోవడం అంత సులభం కాదు. కొన్నిసార్లు మన శత్రువులను మనం గుర్తించలేము. కానీ కంటికి కనిపించని శత్రువు కూడా మనకు కష్టాలు, దురదృష్టం తెచ్చిపెట్టగలడు మనకు తెలియకుండానే కొందరు మనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుంటారు. వాళ్లు మనకు ప్రత్యక్షంగా ఎదురు కాకుండా.. స్నేహపూర్వకంగా నటిస్తూ, మనకు సహాయం చేస్తున్నట్లు నటిస్తారు. ఇలాంటి వారు మంచి పేరు కోల్పోయిన శత్రువులకన్నా ఇంకా ప్రమాదకరమైనవారు. ఇలాంటి వారిని గుర్తించి వారిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోవాలి. శత్రువులకు ప్రతిఘటనగా మనస్సు మీద ఆధిపత్యం కలిగి ఉండటమే మొదటి పద్ధతి.



చాణక్యుడి మాటల్లో శత్రువులను శక్తితో అదుపులో పెట్టకూడదు. వారికి మనసులో స్థానం సంపాదించాలి. ఎంత బలంగా ఉన్నా శత్రువుల బలహీనతలను అర్థం చేసుకుని వారి మనస్సులోకి ప్రవేశించాలి. శత్రువుల మనస్సును అర్థం చేసుకున్నవారు విజయానికి అడ్డుగా ఉన్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు కనుగొంటారు. ఇది విజయానికి దారి తీస్తుంది. శత్రువుతో వాదనకు దిగకుండా ఉండటం మంచిదని చాణక్యుడు చెబుతాడు. వాదనలోకి దిగే ముందు, ఆ వాదన వల్ల కలిగే మంచి-చెడులను ఆలోచించాలి. వీటన్నిటికంటే ముఖ్యమైన విషయం.. మన శత్రువులతో కూడా సహనంతో, స్పష్టంగా మాట్లాడటం. మాటలే యుద్ధంలో ముఖ్యమైన ఆయుధాలు. వారిని అవమానించడం లేదా నిందించడం వల్ల మాత్రమే ప్రతిఘటన పెరుగుతుంది. కాబట్టి వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి, పరస్పరంగా అర్థం చేసుకునేలా చూడాలి. శత్రువులను ఎదుర్కోవడానికి వారు ఎలాంటి వ్యూహాలు వేస్తున్నారో తెలుసుకోవడం అత్యంత ముఖ్యమైన పద్ధతిగా చాణక్యుడు చెబుతాడు. శత్రువులు తమ లక్ష్యాన్ని సాధించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో మనకు అవగాహన ఉంటే వారు ఏం చేయబోతున్నారో ముందుగానే అంచనా వేయగలుగుతాము. శత్రువులను ఎదుర్కోవడంలో విజయవంతం కావాలంటే మన మాటలు కంటే మన చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మన అనుభవాలను , రహస్యాలను సన్నిహితులకి మాత్రమే చెప్పాలి.

# భారీ ఆధిక్యం దిశగా భారత్

## రాహుల్, జురేల్, జడేజా సెంచరీలు

## విండీస్ పై పూర్తి ఆధిపత్యం

## 162 పరుగులకే విండీస్ ఆలౌట్

## అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో తొలి టెస్ట్





వెస్టిండీస్‌పై నిప్పులు చెరిగిన సిరాజ్..ఈ మ్యాచ్‌లో జడ్డు సెంచరీతో అదరగొట్టాడు. ఇటీవల ఇంగ్లాండ్ పర్యటనలో అదరగొట్టిన జడ్డూ, మరోసారి తన ఫామ్ చాటుకున్నాడు. ఈ క్రమంలోనే అరుదైన ఘనత సాధించాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోనిని అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో కరేబియన్ బౌలర్ జోమెల్ వారికన్ వేసిన బంతి, జడేజా అద్భుతమైన సిక్స్‌గా మలిచాడు. ఇది అతని టెస్ట్ కెరీర్‌లో 78వ సిక్స్. ఎంఎస్ ధోని కూడా టెస్టుల్లో 78 సిక్సర్లే సాధించాడు. ఆ తర్వత మరో సిక్స్‌తో ధోనిని అధిగమించాడు. ప్రస్తుతం జడ్డూ 79 సిక్స్‌లతో ఉన్నాడు. భారత బ్యాటర్లలో రోహిత్ శర్మ (88 సిక్స్‌లు), రిషభ్ పంత్ (90 సిక్స్‌లు), వీరేంద్ర సెహ్వాగ్ (91 సిక్స్‌లు) మాత్రమే జడేజా కంటే ముందున్నారు. వీరిలో రిషభ్ పంత్ ఒక్కడే ఇప్పటికీ టెస్ట్ క్రికెట్ ఆడుతున్నాడు. అయితే, ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో గాయపడిన పంత్, ప్రస్తుత వెస్టిండీస్ సిరీస్‌లో ఆడటం లేదు. ఓపెనర్ కేఎల్ రాహుల్ అద్భుత శతకంతో సత్తా చాటాడు. మొదటి రోజు అర్థశతకం పూర్తి చేసిన అతడు, రెండో రోజు లంచ్‌కు కొద్ది నిమిషాల ముందు 100 పరుగుల మార్క్ అందుకున్నాడు. 190 బంతుల్లో అతడు సెంచరీ సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు ఉన్నాయి. టెస్టుల్లో అతడికిది 11వ సెంచరీ. కానీ స్వదేశంలో మాత్రం రెండో శతకమే. ఇంతకుముందు 2016లో చెన్నైలో ఇంగ్లాండ్‌పై సెంచరీ నమోదు చేశాడు. అయితే, లంచ్ తర్వాత బ్యాటింగ్‌కు తిరిగి వచ్చిన రాహుల్, ఒక్క పరుగు కూడా జోడించకుండా పెవిలియన్‌కు చేరాడు. అంతకుముందు, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 100 బంతుల్లో 50 పరుగులు చేశాడు. అంతకుముందు టాస్ నెగ్గిన విండీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ భారత బౌలర్లు తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ బ్యాటర్లకు చుక్కలు చూపించారు. దీంతో విండీస్ 162 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జస్టిన్ గ్రేవ్స్ (32 పరుగులు) టాప్ స్కోరర్. ఓపెనర్లు జాన్ కాంమెల్ (8), చందర్‌పాల్ (0) స్వల్ప స్కోర్లు చేశారు. అలిక్ (12), బ్రెండన్ కింగ్ (13), రోస్టన్ ఛేజ్ (24), షయ్ హెూప్ (26), పెర్రి (11), వారికన్ (8), లేన్ (1) అందరూ స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. టీమ్ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 4, జస్ప్రీత్ బుమ్రా 3, కుల్దీప్ 2, వాషింగ్టన్ సుందర్ 1 వికెట్లు దక్కించుకున్నారు. మిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్ నిప్పులు చెరిగాడు. టాస్ ఓడి బౌలింగ్‌కు దిగిన టీమిండియాకు అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. తన తొలి స్పెల్‌లోనే సిరాజ్ 3 వికెట్లు పడగొట్టి విండీస్ పతనాన్ని శాసించాడు. దాంతో సిరాజ్‌పై నెటిజన్లు ప్రశంసల జల్లు కురుస్తోంది. సిరాజ్ ధాటికి వెస్టిండీస్ 90 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. సిరాజ్‌తో పాటు కుల్దీప్ యాదవ్, బుమ్రా చెరో వికెట్ తీసారు. ఈ మ్యాచ్ ఆరంభంలోనే తేజ్‌నారాయణ్ చందర్‌పాల్(0)ను సిరాజ్ కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే జాన్ కాంప్‌బెల్(8)ను జస్ప్రీత్ బుమ్రా కీపర్ క్యాచ్‌గా ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన బ్రాండన్ కింగ్(13)ను స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేసిన సిరాజ్.. ఆచితూచి ఆడిన అలిక్ అథనాసియస్(12)ను క్యాచ్ ఔట్‌గా వెనక్కిపంపాడు. అతను కొట్టిన షాట్ నేరుగా స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ చేతిలో పడింది.దాంతో వెస్టిండీస్ 42 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ రోస్టన్ ఛేజ్(22 బ్యాంటింగ్) షైహెూప్(26) ఆచితూచి ఆడుతూ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. 48 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని విడదీసేందుకు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పిన్నర్లను రంగంలోకి దించాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టుకున్న కుల్దీప్ యాదవ్ తన రెండో ఓవర్‌లోనే షైహెూప్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఈ వికెట్ అనంతరం అంపైర్లు లంచ్ బ్రేక్ ప్రకటించారు.ఇంగ్లండ్ పర్యటనలో అద్భుత ప్రదర్శన కనబర్చిన సిరాజ్.. అదే జోరును సొంతగడ్డపై కొనసాగిస్తున్నాడు. సొంతగడ్డపై సిరాజ్ రాణించలేడనే విమర్శలను తుడిచిపెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను టీమిండియా 2-2తో డ్రా చేసుకున్న సంగతి తెలిసిందే. ఆఖరి టెస్ట్‌లో సిరాజ్ అద్భుత ప్రదర్శనతో టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్నందించాడు. ఈ పర్యటనలో అతను ఐదు టెస్ట్‌లు ఆడి 23 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో సిరాజ్5 వికెట్ల ఘనతను అందుకోవాలని ఫ్యాన్స్ ఆకాంక్షిస్తున్నారు.



# చరిత్ర సృష్టించిన జస్ప్రీత్ బుమ్రా..

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. టెస్ట్‌ల్లో సొంతగడ్డపై అత్యంత వేగంగా 50 వికెట్లు పడగొట్టిన భారత బౌలర్‌గా జవగళ్ శ్రీనాథ్‌తో సమంగా బుమ్రా నిలిచాడు. ఈ క్రమంలో అతను కపిల్ దేవ్ రికార్డ్‌ను అధిగమించాడు. వెస్టిండీస్‌తో అహ్మదాబాద్ వేదికగా గురువారం ప్రారంభమైన తొలి టెస్ట్‌లో మూడు వికెట్లు తీయడం ద్వారా బుమ్రా ఈ ఫీట్ సాధించాడు.బుమ్రా, జవగళ్ శ్రీనాథ్ 24 ఇన్నింగ్స్‌ల్లో సొంతగడ్డపై 50 టెస్ట్ వికెట్లు సాధించారు. కపిల్ దేవ్ 25 ఇన్నింగ్స్‌లో ఈ ఘనతను అందుకున్నాడు. అయితే సొంతగడ్డపై బుమ్రాదే అత్యుత్తమ యావరేజ్ కావడం విశేషం. 17 యావరేజ్‌తో బుమ్రా 50 వికెట్లు పడగొట్టగా.. రిచీ బెనాడ్ 18.38 యావరేజ్‌తో బుమ్రా తర్వాతి స్థానంలో ఉన్నాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 200 వికెట్ల మైలురాయి అందుకునేందుకు బుమ్రా దూసుకెళ్తున్నాడు. ప్రస్తుతం అతను 173 వికెట్లతో నిలిచాడు. డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌లో అతను ఈ మైలురాయి అందుకునే అవకాశం ఉంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 162 పరుగులకు కుప్పకూలింది. వెస్టిండీస్ బ్యాటర్లలో జస్టిన్ గ్రీవ్స్(48 బంతుల్లో 4 ఫోర్లతో 32), షైహెూప్(36 బంతుల్లో 3 ఫోర్లతో 26), రోస్టన్ ఛేజ్(43 బంతుల్లో 4 ఫోర్లతో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లు తీయగా.. జస్ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ ఇన్నింగ్స్ రెండు సెషన్లలోనే ముగిసింది.

# కేఎల్ రాహుల్ కొత్త మైలురాయి

భారత టెస్ట్ జట్టు ఓపెనర్ కేఎల్ రాహుల్ తన అద్భుతమైన ఫామ్‌ను మరోసారి నిరూపించుకున్నాడు. అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో నిలకడగా రాణించడం ద్వారా 2025లో టెస్ట్ క్రికెట్లో ఓపెనర్‌గా అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కొత్త మైలురాయిని చేరుకున్నాడు. ఈ సెంచరీతో కేఎల్ రాహుల్ ఇంగ్లాండ్‌కు చెందిన బెన్ డకెట్‌ను వెనక్కి నెట్టేశాడు.ఈ ఏడాది టెస్ట్ క్రికెట్‌లో ఇంగ్లాండ్ ఓపెనర్ బెన్ డకెట్, కేఎల్ రాహుల్ ఇద్దరూ పరుగుల వేటలో పోటీ పడ్డారు. అహ్మదాబాద్ టెస్ట్ ప్రారంభానికి ముందు 2025లో అత్యధిక పరుగులు చేసిన ఓపెనర్ల జాబితాలో డకెట్ 602 రన్స్‌తో మొదటి స్థానంలో ఉన్నాడు. అయితే వెస్టిండీస్‌పై రాహుల్ అద్భుతమైన సెంచరీ సాధించడంతో, అతను మొత్తం 649 పరుగులతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ ప్రదర్శనతో రాహుల్ ఈ ఏడాది అత్యుత్తమ టెస్ట్ ఓపెనర్ అనిపించుకున్నాడు.అహ్మదాబాద్ టెస్ట్‌లో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి కేఎల్ రాహుల్ 114 బంతుల్లో 6 బౌండరీలతో 53 పరుగులతో క్రీజులో ఉన్నాడు. రెండో రోజు ఆటలోనూ అద్భుతంగా ఆడిన కేఎల్ రాహుల్, తన కెరీర్‌లో 11వ టెస్ట్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు.కేఎల్ రాహుల్, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌తో కలిసి తొలి వికెట్‌కు 68 పరుగులు జోడించి భారత్‌కు శుభారంభం అందించాడు. జైస్వాల్ 54 బంతుల్లో 7 బౌండరీలతో 36 పరుగులు చేసి ఔటయ్యాడు.ఓపెనర్‌గానే కాకుండా 2025 సంవత్సరంలో టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కూడా కేఎల్ రాహుల్ మూడో స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, జింబాబ్వేకు చెందిన సీన్ విలియమ్స్ మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. ఈ ఏడాది ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో లీడ్స్‌లో 137 పరుగులు, లార్డ్స్‌లో సెంచరీ సాధించిన కేఎల్ రాహుల్.. తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించడం భారత టెస్ట్ జట్టుకు గొప్ప బలంగా మారింది.



# ధోనీ సరసన జడేజా..
# టెస్టుల్లో అరుదైన ఘనత



భారత సీనియర్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా అరుదైన ఘనతను దక్కించుకున్నాడు. టెస్టుల్లో లెజెండరీ వికెట్ కీపర్ ఎంఎస్ ధోనీ సరసన నిలిచాడు. ఈ ఫార్మాట్లో అత్యధిక సిక్సర్లు బాదిన క్రికెటర్లలో ధోనీ సరసన జడ్డూ చేరాడు. తాజాగా అహ్మదాబాద్ లో జరుగుతున్న తొలి టెస్టులో 5 సిక్సర్లు కొట్టిన జడేజా.. తన కెరీర్లో 78వ సిక్సర్ ను సాధించాడు. దీంతో ధోనీ సరసన నిలిచాడు. ఈ మ్యాచ్ లో జడేజా అజేయ సెంచరీ (176 బంతుల్లో 104 బ్యాటింగ్, 6 ఫోర్లు, 5 సిక్సర్లు)తో సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఇక క్లాసిక్ ఫార్మాట్ లో అత్యధిక సిక్సర్లు బాదిన రికార్డు వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్, మాజీ విధ్వంసక ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉంది. వీరిద్దరూ కెరీర్లో 90 సిక్సర్లు బాది అగ్రస్థానంలో నిలిచారు. వారి తర్వాత స్థానంలో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 88 సిక్సర్లతో నిలిచాడు. ఇక తొలి స్థానంలో ఉన్న పంత్ గురించి తెలిసిందే. పరిస్థితులు ఎలా ఉన్న తనదైన శైలిలో ధనాధన్ ఆటతీరుతో అభిమానులను అలరిస్తాడు. కేవలం 27వ పడిలోనే , ఆడిన 47 టెస్టుల్లోనే పంత్ ఈ ఘనత సాధించాడు. మరో మ్యాచ్ ఆడితే తనే అత్యధిక సిక్సర్లు బాదిన ఇండియన్ క్రికెటర్ గా రికార్డు సాధించడంతోపాటు వంద సిక్సర్ల మార్కును కూడా అతి త్వరలో చేరుకుంటాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఫార్మాట్ ఏదైనా కానీ, సిక్సర్లను మంచి నీళ్లు తాగినట్లుగా బాదడం సెహ్వాగ్ శైలి.. సెంచరీ, డబుల్ సెంచరీ, ట్రిపుల్ సెంచరీ ఇలా మైలురాయిని సమీపించినప్పుడు కూడా సిక్సర్లు బాది, ఆ మార్కును చేరుకున్న అరుదైన ఆటగాడు సెహ్వాగ్.

# ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మీరాబాయి అద్భుతం

వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో భారత స్టార్ మహిళా వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను అద్భుత ప్రదర్శన చేసింది. 48 కిలోల విభాగంలో మీరాబాయి చాను రజత పతకాన్ని గెలుచుకుంది. నార్వేలో జరిగిన ప్రతిష్టాత్మక పోటీలో మీరాబాయి చాను మొత్తం 199 కిలోల( స్నాచ్ లో 84 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 115 కిలోలు) బరువు ఎత్తింది. గతంలో రెండు సార్లు మెడల్ సాధించిన ఈ టోర్నమెంట్‌లో ఇప్పుడు మరోసారి అదరగొట్టింది. మహిళల 48 కిలోల విభాగంలో స్వర్ణాన్ని కోల్పోయి, వెండి పథకంతో ముగించింది. మీరాబాయి స్నాచ్‌లో తన మొదటి ప్రయత్నంలోనే 84 కిలోలు ఎత్తింది. అయితే, తర్వాత రెండు లిఫ్ట్‌లను 87 కిలోల వద్ద తడబడింది. దీంతో ఆమె పోడియం ఫినిషింగ్ కోసం పోటీలో ఉండటానికి క్లీన్ అండ్ జెర్క్‌లో 110 కిలోలకు పైగా వెయిట్ చేయాల్సి వచ్చింది. అయితే మీరాబాయి క్లీన్ అండ్ జెర్క్‌లో రాణించింది. 109 కిలోల బరువుతో ప్రారంభించి, 112 కిలోలకు మెరుగుపడి, 115 కిలోల లిఫ్ట్‌తో ముగించింది. ఈవిధంగా ఆమె మొత్తం 199 కిలోల బరువు ఎత్తి సిల్వర్ సొంతం చేసుకుంది. ఉత్తర కొరియాకు చెందిన రి సాంగ్-గమ్ 213 కిలోలు ఎత్తి వరల్డ్ రికార్డు సాధించి, గోల్డ్ మెడల్‌ను గెలుచుకుంది. మీరాబాయికి 2022 ఎడిషన్‌లో విజయం తర్వాత ప్రస్తుతమిది రెండో సిల్వర్ మెడల్. మొత్తం మీద, ఈ ఈవెంట్‌లో ఇది మీరాబాయ్‌కు మూడో పతకం. 2017లో జరిగిన ఈ ఈవెంట్‌లో ఆమె బంగారు పతకాన్ని సాధించింది. ఓవరాల్‌గా ఆమెకు ఇది 14వ ఇంటర్‌నెష్నల్ మెడల్. తన ఖాతాలో 2021 టోక్యో ఒలింపిక్స్‌లో రజతం, కామన్వెల్త్ క్రీడల్లో మూడు పతకాలు (2018, 2022లో స్వర్ణం, 2014లో రజతం), కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లలో అయిదు (నాలుగు స్వర్ణాలు, ఒక రజతం), 2020 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో ఒక బ్రాంజ్ పతకం, 2016 దక్షిణాసియా క్రీడల్లో ఒక గోల్డ్ ఉన్నాయి. లవ్‌ప్రీత్ సింగ్, గతంలో కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత వెయిట్‌లిఫ్టర్‌గా, ఇప్పుడు పురుషుల బృందానికి నాయకత్వం వహిస్తున్నాడు.అజిత్ నారాయణ, అజయ్ బాబు వల్లూరి ఇద్దరూ కామన్వెల్త్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణాలు గెలిచిన విజయవంతమైన క్రీడాకారులు.భారత బృందం (2025 వరల్డ్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్స్):మహిళలు:మీరాబాయి చాను (48 కిలోలు)కోయెల్ బార్ (53 కిలోలు)బింద్యారాణి దేవి సోరోఖైబం (58 కిలోలు)నిరుపమా దేవి సేరామ్ (63 కిలోలు)హర్జిందర్ కౌర్ (69 కిలోలు)వన్షిత వర్మ (86 కిలోలు)మెహక్ శర్మ (86 కిలోలు పైన)పురుషులు



# బంగ్లా చేతిలో చిత్తుగా ఓడిన పాకిస్థాన్



025 మహిళల వరల్డ్ కప్‌లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 7 వికెట్ల తేడాతో నెగ్గింది. 130 పరుగులు ఛేదనను బంగ్లా జట్టు 31.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 38.3 ఓవర్లలో 129 పరుగులకు కుప్పకూలింది.టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన పాక్ మహిళా బ్యాటర్లకు బంగ్లా బౌలర్లు చుక్కలు చూపించారు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాక్ మహిళల జట్టును 38.3 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌట్ చేశారు. రమీన్ షమీమ్ (23), ఫాతిమా సనా (22), మునీబా అలీ (17), దయానా బేగ్ (16), సిద్రా నవాజ్(15) అలియా రియాజ్ (13) ఇలా ఏ ఒక్కరూ బ్యాటింగ్‌లో బంగ్లా మహిళా బౌలర్ల ధాటికి నిలవలేకపోయారు. షోర్నా అక్తర్ మూడు వికెట్లు తీయగా, మరూఫా అక్తర్, నహిదా అక్తర్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. నిషితా అక్తర్, ఫాతిమా, రబేయా ఖాన్‌లు తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా మహిళల జట్టుకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. ఫర్గానా (2), షర్మిన్ అక్తర్ (10) తక్కువ పరుగులకే ఔటయ్యారు.

# నానితో సినిమాకు సుజిత్ క్లాప్



ఓజి విడుదల కాక ముందే నాని హీరోగా దర్శకుడు సుజీత్ ఓ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏడాది దాటినా మరో అప్‌డేట్ లేకపోవడంతో ఈ చిత్రం క్యాన్సిల్ అయిందనే రూమర్స్ ఇటీవల వచ్చాయి. 'ఓజీ' ప్రమోషన్స్‌లోనే సుజీత్ వాటికి చెక్ పెట్టారు. నానితో సినిమా ఉంటుందని స్పష్టం చేశారు. తాజాగా ఈ చిత్రాన్ని ప్రారంభించారు. దసరాని పురస్కరించుకుని ఈ సినిమాని లాంఛనంగా హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ వేడుకకు హీరో వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై, ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సంబంధిత ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. సినిమాలోనూ కలిసి నటిస్తున్నారా? అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందని, మరిన్ని అప్‌డేట్స్ రాబోతున్నాయని నిర్మాత వెంకట్ బోయనపల్లి తెలిపారు. సుజీత్ 'ఓజీ' విజయాన్ని ఆస్వాదిస్తుండగా.. నాని 'ది ప్యారడైజ్'లో నటిస్తున్నారు. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రమిది. నానితో చేయబోయే సినిమా 'ఓజీ' యూనివర్స్‌లోకి వస్తుందా? అన్న ప్రశ్నకు ఇటీవల సుజీత్ సమాధానమిచ్చారు. తన తొలి సినిమా 'రన్ రాజా రన్' స్టైల్‌లో ఉంటుందని, 'ఓజీ' యూనివర్స్‌లో భాగం కాదని తెలిపారు. ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. కానీ, అధికారిక ప్రకటన లేదు.

# 'అరుంధతి'లో అనుష్క లా తిరగబడాలి!



లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లో నటించాలని ఆశ పడనది ఎవరు? నటిగా ప్రయాణం మొదలు పెట్టిన హీరోయిన్లు అంతా ఓ స్టేజ్కి వచ్చిన తర్వాత ఉమెన్ సెంట్రిక్ చిత్రాల పై ఓపెన్ అవుతుంటారు. వాటిలో ఎలాంటి పాత్రలు పోషించాలన్నది రివీల్ చేస్తుంటారు. కమర్శియల్ చిత్రాలకంటే బాక్సాఫీస్ వద్ద సోలోగా సత్తా చాటితే వచ్చే గుర్తింపు మరింత ప్రత్యేకమైనదిగా భావిస్తారు. ఈనేపథ్యంలో కొంత మంది భామలు నాయిక ప్రాధాన్యం గల చిత్రాలను డ్రీమ్ ప్రాజెక్ట్ లను గానూ భావిస్తుంటారు. తాజాగా అందాల రాశీఖన్నా కూడా తన డ్రీమ్ ప్రాజెక్ట్ ఎలా ఉండాలి? అన్నది రివీల్ చేసింది. అరుంధతి%-%లో అనుష్క శెట్టి పోషించిన పాత్రల్లో కనిపించాలని ఉందని తెలిపింది. అలాంటి పాత్రల్లో నటించాలనే ఆశ ఆ సినిమా చూసినప్పటి నుంచి కలిగిందంది. అంతకు ముందు యాక్షన్ చిత్రాలు...మైథలాజికల్ చిత్రాలు చేయాలని ఉండేదని కానీ %-%అరుంధతి%-% తర్వాత ఆలోచన మారినట్లు తెలిపింది. అలాగని ఆ తరహా చిత్రాలకు దూరం కానని...అవకాశం వస్తే వాటిలోనూ నటించాలని ఉందని వెల్లడించింది. అలాగే తనకు ధైర్యం, తెగువా ఎక్కువే అంది. ఎలాంటి పరిస్థితులునైనా ధైర్యంగా ఎదుర్కుంటానంది. తనని భయ పెట్టడం..బెదిరించడం అంత సులభం కాదంది. తనలో కూడా దుర్గామాత, పార్వతిలు ఉన్నారంది. వాళ్లలో ఉండే ప్రేమ, దయగుణంతో పాటు ఆవేశం, ఆగ్రహం ఇలా ప్రతీ భావోద్వేగం తనలో కూడా ఉన్నాయంది. సాధారణంగా కోపం రావడం తక్కువే అయినా వస్తే మాత్రం శివ తాండవం ఆడేస్తానంది. కళ్ల ఎదుట ఎదైనా అన్యాయం జరిగితే దానిపై ఫైట్ చేయడానికి ఎంత మాత్రం వెనకడుగు వేయనంది. అలా తన దృష్టికి వచ్చిన చాలా సమస్యల్ని పరిష్కరించినట్లు తెలిపింది. %యూశ్రీంశీ =ఝుం% - శోభిత స్పెషల్ పోస్ట్.. అలా అనేసుకుందేంటి? %నూ౦జవతీఱంవవఎవత్% అలాగే ఇండస్ట్రీలో నో చెప్పడానికి కూడా చాలా ధైర్యం కావాలంది. కెరీర్ ఆరంభంలో చాలా మంది చాలా సలహాలు ఇచ్చేవారని..ఇది కచ్చితంగా చేయాలని తనపై ఒత్తిడి తీసుకోచ్చే వారంది. కానీ అవతలి వారు ఎన్ని చెప్పినా? అప్పటికి ఊ కొట్టి ఆ తర్వాత తాను తీసుకునే నిర్ణయంపైనే ముందుకెళ్లినట్లు తెలిపింది. ఎలాంటి కథలు వచ్చినా అవి తన మనసుకు నచ్చితే తప్ప లేదంటే నిర్మొహమాటంగా నో చెప్పేస్తానంది. ఇప్పటి వరకూ పనిచేసిన అన్ని భాషల్లోనూ ఇదే తీరుతో ముందుకెళ్లినట్లు తెలిపింది

## మన శంకర వరప్రసాద్‌గారులో ఉదిత్ నారాయణ్ పాట




కమర్షియల్ హంగులతో చక్కటి వినోదాన్ని పంచే దర్శకుడు అనిల్ రావిపూడి కొత్త పంథాను అనుసరిస్తున్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా వెంకటేశ్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం' తీసి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నారు. ఇక ఇందులోని 'గోదారి గట్టుమీద' పాటను రమణ గోగులతో పాడించి నేటి యువతరాన్ని సైతం కట్టిపడేశారు. ఇప్పుడు అలనాటి క్రేజీ గాయకుడు ఉదిత్ నారాయణ్‌తో మేజిక్ క్రియేట్ చేసేందుకు అనిల్ రావిపూడి సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. నయనతార కథానాయిక. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా సినిమాను తీసుకొచ్చేందుకు ముస్తాబు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఉదిత్ నారాయణ్‌తో ఓ పాట పాడిస్తున్నారు. 90 దశకం చివరిలో 2000 సంవత్సరం తర్వాత వచ్చిన తెలుగు సహా ఇతర భాషల్లో ఉదిత్ నారాయణ్ స్వరం శ్రోతలను ఓ ఊపు ఊపేసింది. మరీ ముఖ్యంగా తెలుగులో ఆయన పాటలకు విశేషమైన క్రేజ్ ఉండేది. చిరంజీవి నటించిన చిత్రాల్లోని 'రామ్మా చిలకమ్మా..', 'కైకలూరి కన్నె పిల్ల..', 'వానా వానా వెన్నెల వానా...' వంటి పాటలను ఉదిత్ నారాయణ్ ఆలపించారు. అవి ఎవర్‌గ్రీన్‌గా నిలిచాయి. ఇప్పుడు మరోసారి 'మీసాల పిల్ల' అంటూ తన స్వరంతో అలరించబోతున్నారు. దీనికి చిరంజీవి డ్యాన్స్, గ్రేస్ తోడైతే వెండితెరపైన నిజంగా సంక్రాంతి సందడే.

## ఆనాడు ఒక్క షో ప్రదర్శన కోసం కష్టపడ్డా కాంతారా విజయం మర్చిపోలేనిదన్న రిషబ్ శెట్టి




రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఆయన గత రోజులను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు. 2016లో తన సినిమాను ఒక్క షో ప్రదర్శించడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు. ఈరోజు తనకు దక్కుతున్న గౌరవం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. 2016లో నా చిత్రం సాయంకాలం షో ప్రదర్శించడం కోసం పడిన కష్టం నుంచి 2025లో 5000కు పైగా థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించే వరకూ ఇదీ.. దర్శకుడిగా నా జర్నీ. ఈ సినీ ప్రయాణం దేవుడి దయతో పాటు మీ ప్రేమాభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేను. మీ ఆదరణతోనే ఈ విజయం సాధ్యమైంది. నన్ను ఆదరించిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతల అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 2012లో 'తుగ్లక్' అనే సినిమాతో తన కెరీర్ ప్రారంభించిన రిషబ్ శెట్టి నటుడిగా, దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. మొదటిసారి 2016లో 'రిక్కీ' అనే సినిమాకు దర్శకత్వం వహించారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఆ సినిమా పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. 2022లో ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార'కు జాతీయస్థాయిలో గొప్ప గుర్తింపు వచ్చింది. చిన్న సినిమాగా విడుదలై బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకొని అవార్డులు తెచ్చింది. ఇప్పుడు దీని ప్రీక్వెల్‌గా వచ్చిన 'కాంతార చాప్టర్ 1'కూడా అదేస్థాయిలో ఆదరణ సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే.

## బాలయ్య 'తాండవం' మొదలయ్యేది అప్పుడే.. 'అఖండ 2' విడుదల తేదీ ఖరారు



నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'అఖండ 2: తాండవం' సినిమా విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడింది. మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో వస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను ఈ ఏడాది డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాతలు గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు.ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నాయని చిత్ర వర్గాలు తెలిపాయి. కొన్ని రోజుల క్రితం విడుదల చేసిన టీజర్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించడంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే సినిమాను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. విడుదల తేదీ పోస్టర్‌లో బాలకృష్ణ పొడవాటి జుట్టు, గడ్డంతో, ఒంటిపై రుద్రాక్ష మాలలతో, చేతిలో భారీ త్రిశూలం పట్టుకుని అఘోర గెటప్‌లో చాలా పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. ఆయన వెనుక మంచుతో కప్పబడిన వాతావరణం ఈ లుక్‌కు మరింత ఆకర్షణ తీసుకొచ్చింది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా,

## మాస్టర్ ప్లాన్ తో.. మాస్ రాజా అనార్కలి..!



మాస్ మహారాజ్ రవితేజ నెక్స్ట్ మాస్ జాతర సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. భాను భోగవరపు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను సితార నాగవంశీ నిర్మిస్తున్నారు. మాస్ జాతర సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది. ధమాకా హిట్ పెయిర్ మరోసారి మాస్ ఆడియన్స్ కి జాతర శోభ తెచ్చేలా ఈ సినిమా వస్తుంది. ఈ సినిమా రిలీజ్ విషయంలో కాస్త కన్ ఫ్యూజన్ ఏర్పడగా ఫైనల్ గా అక్టోబర్ 31న ఈ సినిమా రిలీజ్ లాక్ చేశారు. ఈసారి మాస్ రాజా ఫ్యాన్స్ కి కచ్చితంగా మాస్ ఫీస్ట్ అంటున్నారు మేకర్స్. ఎమోషనల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్.. ఇక ఈ సినిమా తర్వాత రవితేజ కిషోర్ తిరుమల డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. అనార్కలి టైటిల్ తో వస్తున్న ఈ సినిమాలో కెతిక శర్మ, ఆషిక రంగనాథ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. కిషోర్ తిరుమల సినిమాలన్నీ చాలా సైలెంట్ గా ఎమోషనల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ గా ఉంటాయి. అతను మాస్ మహారాజ్ రవితేజతో సినిమా చేయడం సంథింగ్ స్పెషల్ గా ఉంది. ఐతే ఈ సినిమా యూరప్ షెడ్యూల్ ఒక్కటి పెండింగ్ ఉందట. త్వరలోనే యూరప్ వెళ్లి అక్కడ లాంగ్ షెడ్యూల్ లో సినిమా పూర్తి చేస్తారట. ఈ సినిమాను 2026 సంక్రాంతికి రిలీజ్ చేసేలా ప్లానింగ్ ఉంది. ఎస్.ఎల్.వి బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి ఈ సినిమా


**Published by goli sammi reddy, Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: pittala ravinder. RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com**